# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 71 | విశాఖపట్నం | 11-12-2025 గురువారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 71 | VISAKHAPATNAM | 11-12-2025 THURSDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్ APTEL/25/A2082 PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934


## ప్రజలు మెచ్చేలా పాలన సాగాలని అధికారులకు

# చంద్రబాబు ఆదేశం



**అమరావతి, పతాకం న్యూస్:** ప్రజల ఆకాంక్షల మేరకు పథకాల్లో మార్పులు, చేర్పులు జరగాలని ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. ప్రతి శాఖ చేసిన పనులన్నీ తన వద్ద రికార్డు రూపంలో ఉన్నాయని చెప్పారు. సచివాలయంలో సీఎం అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీల సదస్సు నిర్వహించారు. వృద్ధిరేటు పెంపునకు తీసుకోవాల్సిన అంశాలు, అమలు ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని దిశానిర్దేశం చేశారు. దస్త్రాల క్లియరెన్స్‌లో మంత్రులు వేగం పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారు. ఫైల్స్ క్లియరెన్స్ టైం రిపోర్ట్‌ను ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ సదస్సులో ప్రదర్శించారు. మంత్రులు డోలా, నిమ్మల, ఫరూక్ 2 రోజులు, సీఎం చంద్రబాబు, లోకేశ్?, నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, సత్యకుమార్, దుర్గేష్ 3 రోజులు సమయం తీసుకుంటున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సగటున 4 రోజుల్లో ఫైల్స్ క్లియర్ చేస్తున్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 11 రోజులు తీసుకుంటుండగా కొల్లు రవీంద్ర, మండిపల్లి రాంప్రసాద్ అత్యధికంగా 15 రోజుల సమయం తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరగా ఫైల్స్ క్లియర్ చేయాలని సీఎం సూచించారు. ప్రజల్లో సానుకూల దృక్పథం పెంచేలా ప్రభుత్వ శాఖలు పని చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చిచెప్పారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. టెక్నాలజీ ఆడిటింగ్‌తో పాటు అధికారుల్లో ప్రవర్తన మారితే ప్రజల్లో సంతోషిస్తారన్నారు. మంత్రులు, ఉన్నతాధికారులు పౌరసేవలను మరింత మెరుగ్గా మార్చడానికి పని చేయాల్సిన సమయం ఇది అన్నారు. సేవల డెలివరీ వద్దే సమస్య ఉంటోందని, మూడు నెలల్లో అంతా పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. వీటితో పాటు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు సంతృప్తిగా లేకపోతే బంగారం ఇచ్చినా లాభం ఉండదని అభిప్రాయపడ్డారు. అంతా కలిసి పనిచేస్తే మూడు నెలల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చే అవకాశం ఉందని తెలిపారు. 'అనంతపురం వేరుశనగ రైతులకు దేశంలోనే తొలిసారి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. ఆ జిల్లాలో కరవు తీర్చేందుకు ఇజ్రాయెల్ సాంకేతికతను పరిశీలించాం. రాయలసీమలో పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఉండేది. అనంతపురం జిల్లాలో నాణ్యమైన వేరుశనగ పండేలా చర్యలు చేపట్టాం. అన్నా హజారే, రాజేంద్రసింగ్ స్ఫూర్తితో జలసంరక్షణ చేపట్టాం. రాయలసీమలో ఇప్పుడు భూగర్భజలాలు పైకి వచ్చాయి. భూగర్భజలాలు 3 మీటర్లకు చేరితే ఖర్చుపెట్టే బడ్జెట్ తగ్గుతుంది. సౌరశక్తి వినియోగించుకుంటే విద్యుత్ డిమాండ్ బాగా తగ్గుతుంది. ఈ ఏడాది కరెంట్ ఛార్జీలు పెంచం. దేశంలో ఇండస్ట్రియల్ పార్కులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం మనదే.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సుపరిపాలన కోసం అవసరమైతే బిజినెస్ రూల్స్ మార్చుకోవచ్చని, పాలనా రిత్యా రాజ్యాంగంలో చాలాసార్లు సవరణలు చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోని మొదటి రెండు త్రైమాసికాల్లో సాధించిన ఆర్థిక ఫలితాలపై సమావేశంలో సమీక్షించారు. జీఎస్డీపీ, కేపీఐ, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్, డేటా ఆధారిత పాలన? అంశాలపై సూచనలు చేశారు. సూపర్ (తరువాయి 2వ పేజీలో)

## పంచాయతీరాజ్ వ్యవస్థను

# బలోపేతం చేస్తాం: పవన్



**మంగళగిరి, పతాకం న్యూస్:** పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తామని.. దీనికి ఉద్యోగులంతా కలిసి రావాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో బదిలీలు, పదోన్నతులకు రేట్ కార్డ్ పెట్టి వ్యాపారం చేశారని, తమ ప్రభుత్వంలో మాత్రం పారదర్శకంగా అర్హతకే ప్రాధాన్యత ఇచ్చామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో నిర్వహించిన 'మాటామంతీ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన శాఖలో పెండింగ్‌లో ఉన్న 10 వేల పదోన్నతులను పూర్తి చేశామని ఆయన వెల్లడించారు. పల్లెలే దేశానికి వెన్నెముక అనే నమ్మకంతోనే పంచాయతీరాజ్ శాఖను తాను తీసుకున్నానని పవన్ తెలిపారు. తన తండ్రి కూడా ప్రభుత్వ ఉద్యోగేనని, ప్రమోషన్ కోసం ఒక కుటుంబం ఎలా ఎదురుచూస్తుందో తనకు తెలుసని గుర్తుచేసుకున్నారు. అందుకే బాధ్యతలు చేపట్టగానే పదోన్నతులపై దృష్టి సారించానన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సు చేసినా అర్హత, అనుభవం, పనితీరు ఆధారంగానే ప్రమోషన్లు ఇచ్చామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొందరు ఉద్యోగులు తమ సమస్యలను పవన్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు సకాలంలో సంతకాలు చేయకపోవడంతో జీతాలు, బిల్లులు ఆలస్యమవుతున్నాయని వాపోయారు. దీనిపై తీవ్రంగా స్పందించిన పవన్ కల్యాణ్, నిర్లక్ష్యంగా వ్యవహరించే సర్పంచ్‌ల జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల జీతాలు ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారిపై ఎవరు దాడులు చేసినా కఠినంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని బయటకు తీస్తామన్నారు.

## కోటి సంతకాల సేకరణతో గవర్నర్‌కు

# ఫిర్యాదు చేస్తా: బొత్స



**విజయనగరం, పతాకం న్యూస్:** రాష్ట్రం లో వైద్య విద్యను పూర్తిగా ప్రైవేటుపరం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరో పించారు. ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేందుకే ఈ నిర్ణయం తీసు కున్నారని విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా ఇలా జగరడంలేదని అన్నారు. విజ యనగరంలో బుధవారం ఆయన మీడి యాతో మాట్లాడారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టా మని బొత్స తెలిపారు. త్వరలోనే వైఎస్ జ గన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో గవర్నర్‌ను కలిసి ఈ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. "చంద్రబాబు నైజం ఎప్పు డూ కార్పొరేట్లకు అనుకూలంగానే ఉం టుంది. ఇది కొత్తేమీ కాదు, ఆయన తీరు మొదటి నుంచీ ఇంతే" అని ఆయన వ్యా ఖ్యానించారు. గత వైసీపీ ప్రభుత్వం పేదల కోసం మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటికి కనీస నిధులు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు.

## విశాఖ గూగుల్ డేటా సెంటర్‌పై చర్చ..

# సుందర్ పిచాయ్‌తో లోకేశ్ భేటీ


**అమెరికా:** రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో అమెరికాలో పర్యటి స్తున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ టెక్ దిగ్గజ సంస్థల సీఈవోలతో సమావేశమయ్యారు. శాన్ ఫ్రాన్సిస్కోలో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌లతో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్‌తో జరిగిన సమావేశంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేయనున్న 15 బిలియన్ డాలర్ల ఏఐ డేటా సెంటర్ పనుల పురోగతిపై ప్రధానంగా చర్చించారు. ఈ భారీ పెట్టుబడికి ముందుకు వచ్చినందుకు గూగుల్ బృందానికి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఏపీలో రాబోతున్న డ్రోన్ సిటీలో గూగుల్ డ్రోన్ అసెంబ్లీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన సుందర్ పిచాయ్, ఏపీ



ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థలో చర్చించి నిర?యం తీసుకుంటామని తెలిపారు. అమెరికా వెలుపల గూగుల్ పెడుతున్న అతిపెద్ద ఎఫ్‌డీఐ విశాఖ డేటా సెంటర్ అని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీలో గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ కూడా పాల్గొన్నారు. అనంతరం అడోబ్ సీఈవో శంతను నారాయణన్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విశాఖలో అడోబ్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) లేదా డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, శంతను నారాయణన్ డైరెక్టర్‌గా ఉన్న ఫైజర్, కేకేఆర్ వంటి సంస్థల పెట్టుబడులను కూడా ఏపీకి తీసుకురావాలని కోరారు.

# రాహుల్‌గాంధీపై అమిత్ షా తీవ్ర ఆగ్రహం

**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఎన్నికల సంస్కరణలపై జరుగుతున్న చర్చలో రాహుల్ గాంధీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా, అమిత్ షా ఘాటుగా స్పందిం చారు. "మీ ఆదేశాలతో పార్లమెంట్ నడవదు... సభా సమావేశాలను మీరు శాసించలేరు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ కల్పించు కుని, "ముందు నిన్న నేను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పండి" అని డిమాండ్ చేశారు. దీనిపై అమిత్ షా తీవ్రంగా స్పందించారు. తనకు అసెంబ్లీ, పార్లమెంటులో 30 ఏళ్ల అనుభవం ఉందని, తాను ఎప్పుడు మాట్లాడాలో మీరు నిర్దేశించలేరని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను అమిత్ షా తిప్పికొట్టారు. విపక్షాలు 'ఓట్ల దొంగతనం' అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.





## జమల పూర్ణమ్మను పరామర్శించిన జగన్

2లో


పతాకం న్యూస్ APTEL/25/A2082 PATHAKAM NEWS TELEGU DAILY తెలుగు దినపత్రిక

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా.. అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా.. పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS
State Bank of India
A/c No: 44576280686
IFSC:SBIN00021297
DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

## అంగన్‌వాడీల పోరు

అంగన్వాడీ ఉద్యోగులకు వేతనాల పెంపు, గ్రాట్యూటీ, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్‌లో ఉన్న మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చు తదితర సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 12న సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు మూడు సంఘాల సారథ్యంలో కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించాయి. 2023 డిసెంబర్ 12న ఈ మూడు అంగన్వాడీ సంఘాల నాయకత్వంలో వేతనాలు పెంపుతో సహా దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె జరిగింది. ఆ సమ్మె కాలంలో అప్పటి ప్రభుత్వం అంగన్వాడీల మీద 'ఎస్మా' లాంటి క్రూర చట్టాలను తీసుకొచ్చి ఉక్కుపాదంతో అణచాలని తీవ్ర ప్రయత్నాలు చేసింది. షోకాజ్ నోటీసులు ఇచ్చి వేల మందిని తొలగిస్తున్నామని ప్రకటనలు చేసింది. అయినా అంగన్వాడీల ఐక్యత ముందు అవన్నీ భోగిమంటల్లో కలిసిపోయాయి. తీవ్ర నిర్బంధాలను ఎదిరించి 2024 జనవరి 22 తారీఖున నిర్వహించిన 'చలో విజయవాడ' కార్యక్రమానికి వేలాదిమంది అంగ న్వాడీలు హాజరై విజయవాడలో బైఠాయించారు. అప్పటి పోరాట ఫలితంగా మంత్రివర్గంతో జరిగిన చర్చల్లో సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీ యూనియన్లతో చర్చించి ఆమోదయోగ్యమైన రీతిలో వేతనాలు పెంచుతామని, మిగిలిన సమస్యలు పరిష్కరిస్తామని రాతపూర్వకంగా మినిట్స్ కాపీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. సమ్మె సమయంలో ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, కూటమి నాయకత్వం అంగన్వాడీల సమ్మెను బలపరిచారు. ఆ డిమాండ్లు న్యాయమైనవని ప్రకటించారు. తాము అధికారంలోకి వస్తే వేతనాల పెంపు, గ్రాట్యూటీ, అమలు తదితర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మినీ వర్కర్స్ సమస్యలు, మట్టి ఖర్చులు జిఓ లాంటి కొన్ని సమస్యలు పరిష్కారం అయినా వేతనాల పెంపు గురించి పట్టించుకోవడం లేదు. 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు. ఈ కాలంలో నిత్యవసర సరుకుల ధరలు, విద్యా, వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగాయి. పని భారం పెరిగింది. అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు రకరకాల యాప్‌లు తీసుకొచ్చి పని భారం పెంచారు. మరోవైపు కొన్ని జిల్లాల్లో (గుంటూరు, పల్నాడు, అనంతపురం, శ్రీకాకుళం) రాజకీయ వేధింపులు వలన కొంతమంది అంగన్వాడీలను అక్రమంగా తొలగిస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజా ప్రతినిధులు మా వాళ్లని పెట్టుకోవాలని పేరుతో అధికారుల ద్వారా అక్రమ 'మెమో'లు ఇస్తున్నారు. ఇటీవల సత్యసాయి జిల్లాలో సెంటర్లో ఉన్న హెల్పర్‌ను జుట్టు పట్టుకొని లాగి కొట్టిన ఘటనలు నేటికీ కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పనిచేయకపోయినా కేంద్ర ప్రభుత్వం పెట్టిన పోషణ ట్రాకర్ యాప్, రాష్ట్ర ప్రభుత్వం బాల సంజీవని యాప్‌లన్ని అమలు చేయాలని ఒత్తిడి పెంచారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు ఫోన్లు పనిచేయట్లేదు, యాప్‌లు పనిచేయటం కష్టంగా ఉందని తెలియజేసినా ఫలితం లేదు. ఆగస్టు నెలలో పాత మొబైల్స్ వాడకుండా ఆన్లైన్ వర్క్ బంద్ చేసి నిరసన తెలియజేశాం. ఫలితంగా 4,687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతూ జిఓ సాధించడంతోపాటు, కొత్త మొబైల్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీలకు వేతనాలు పెంపు, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ, సంక్షేమ పథకాలు అమలు రకరకాల యాప్‌లు వంటి సమస్యలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. వాటిని సాధించుకునేందుకు మూడు అంగన్వాడీ సంఘాలు మరోసారి ఐక్య ఉద్యమానికి సిద్ధం అవుతున్నాయి. అందులో భాగంగా 2023 డిసెంబర్ 12న సమ్మె ప్రారంభించిన రోజును 2025 డిసెంబర్ 12న ఒక రోజు సమ్మె చేస్తూ అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చాయి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం చెబుతున్న వికసిత భారత్, విశ్వగురు, 'బేటీ బచావో బేటీ పడావో' ఇవన్నీ నినాదాలకే పరిమితమైనవి. భారతదేశంలో 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలు 37 శాతం మంది ఎదుగుదల లోపంతో ఉన్నారు. 17 శాతం మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఆహారం అందక 5 సంవత్సరాలలోపు పిల్లలు 8.8 లక్షల మంది మరణిస్తున్నారు. మాతృ మరణాలు, శిశుమరణాలు తగ్గించడంలో అనుబంధ పోషకాహారం అందించడంలో ప్రీ స్కూల్ విద్య అందించడంలో ప్రాధాన్యత కలిగిన ఐసిడిఎస్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.21,960 కోట్లు కేటాయించింది.

## తెనాలిలో తొలి స్క్రబ్ టైఫస్ కేసు నమోదు



**తెనాలి, పతాకం న్యూస్:** పట్టణంలో స్క్రబ్ టైఫస్ కలకలం రేగింది. ఇప్పటివరకు గుంటూరు తదితర ప్రాంతాలలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాగా తాజాగా మంగళవారం రాత్రి తెనాలి జిల్లా వైద్యశాలలో ఓ కేసు నమోదయింది. చేబ్రోలు మండలం శేకూరు గ్రామానికి చెందిన 53 ఏళ్ల మహిళ జ్వరంతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స నిమిత్తం చేరింది. ఆమెకు వైద్య పరీక్షలు చేసిన అనంతరం స్క్రబ్ టైఫస్ లక్షణాలు ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో ఆసుపత్రిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వార్డులో ఆమెకు చికిత్స అందిస్తున్నారు. అయితే పట్టణంలో తొలి స్రబ్‌టైఫస్ కేసు నమోదు కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి చెప్పారు. వైద్యశాలలో 10 పడకలతో వార్డును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జ్వరం, శరీరంపై రాష్ లను గుర్తించినవారు వెంటనే వైద్యులను సంప్రదించాల్సిందిగా కోరారు.

## తిరుమల పరకామణి చోరీ కేసులో హైకోర్టు కీలక ఆదేశాలు




**అమరావతి, పతాకం న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో జరిగిన నగదు చోరీ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును లోతుగా దర్యాప్తు చేసేందుకు సీఐడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలకు పూర్తి స్వేఛనేస్తూ కీలక ఉత్తర్వులు ఇచ్చింది. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సీఐడీ, ఏసీబీ డైరెక్టర్ జనరల్స్‌కు (డీజీలకు) వెసులుబాటు కల్పించింది. ఈ కేసులో నిందితుడు రవికుమార్ ఆస్తులపై విచారణ కొనసాగించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో ఈ కేసు లోక్ అదాలత్‌లో రాజీ కావడంపై కూడా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. కేసు విచారణను మరింత వేగవంతం చేసేందుకు, సేకరించిన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సీఐడీ, ఏసీబీ డీజీలకు న్యాయస్థానం సూచించింది. ఇది దర్యాప్తును మరింత పకడ్బందీగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడింది. అదేవిధంగా, ఈ కేసుకు సంబంధించి అప్పట్లో టీటీడీ ఏవీఎస్వోగా పనిచేసిన వై. సతీశ్ కుమార్ పోస్టుమార్టం నివేదికను సీల్డ్ కవర్‌లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు అందజేయాలని సీఐడీ అధికారులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## జమలపూర్ణమ్మను పరామర్శించిన జగన్



**విజయవాడ, పతాకం న్యూస్:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ బుధవారం విజయవాడలో పర్యటించారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన పార్టీ సీనియర్ మహిళా నేత, ఎన్టీఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్‌పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మను ఆయన పరామర్శించారు. నగరంలోని కేదారేశ్వరపేటలో ఉన్న జమలపూర్ణమ్మ నివాసానికి వెళ్లిన జగన్, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెప్పారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దని, పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని స్థానిక పార్టీ నాయకులను ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. తమ నేతను చూసేందుకు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు.

## చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన

**పరవాడ, పతాకం న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రజల కల్పతరువు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల పాలిట కొంగు బంగారం విశాఖపట్నంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ కళావేదికపై రాత్రి పరవాడ సినిమాహాలు జంక్షన్ శ్రీ సంతోషి మాత ఆలయం వద్ద గల ప్రసన్న కూచిపూడి నాట్యశాల చిన్నారుల న ృత్య ప్రదర్శన అదరహెూ అనిపించింది. అమ్మవారి మార్గశిర మాసోత్సవం సందర్భంగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు ప్రసన్న కూచిపూడి నాట్య శాల చిన్నారులు సాంప్రదాయ వస్త్రధారణతో కూచిపూడి న ృత్యాన్ని నయన మనోహరంగా ప్రదర్శించారు. చిన్నారుల న ృత్య ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం కళాకారులకు అమ్మవారి ప్రసాదం,జ్ఞాపికలను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా న ృత్య కళాకారిణి అందుకూరి విశ్వనాథ శాస్త్రి ప్రసన్న దంపతులను ఆలయం తరఫున నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. చిన్నారులలో దాగి ఉన్న న ృత్య కళాప్రతిభను వెలికి తీసిన కూచిపూడి న ృత్య కళాకారిణి ప్రసన్నను ప్రత్యేకంగా అభినందించారు.

## వడ్డమానులో రాజధాని రైతులతో మంత్రి నారాయణ సమావేశం



**గుంటూరు, పతాకం న్యూస్:** రెండో విడత భూసమీకరణలో తమ భూములు ఇచ్చేందుకు గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వడ్డమాను రైతులు అంగీకరించారు. అదే సమయంలో కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. రైతుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వచ్చిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్?డీఏ అడిషనల్ కమిషనర్ భార్గవ్ తేజ రైతులతో సమావేశం అయ్యారు. భూ సమీకరణకు మద్దతుగా మైనేని సత్యనారాయణ, తరుణ్ సాయి, శివపార్వతి తమ భూములను మంత్రి నారాయణకు అందజేశారు. ప్రస్తుతం 29 గ్రామాల రైతులకు ఇస్తున్న వార్షిక కౌలును తమకు పెంచి ఇవ్వాలని, గ్రామంలో అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాలని భూములిచ్చిన రైతులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే రాజధానిపై పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్యాకేజీ పెంచాలని రైతులు మంత్రికి విన్నవించారు. ఇబ్బందులను సీఎం చంద్రబాబుతో మాట్లాడి పరిష్కరిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. గతంలో రైతులకు ఎదురైన ఇబ్బందులు పునరావ ృతం కాకుండా పరిష్కరిస్తామని, 29 గ్రామాలతో పాటు సమానంగా మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో రెండు వరుసల రహదారిని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వల్లే అమరావతి నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోందని మంత్రి నారాయణ ఆరోపించారు. మరోవైపు రెండో విడత భూసమీకరణలో భాగంగా ఈనెల 4న పల్నాడు జిల్లా అమరావతి మండలం యండ్రాయి ప్రాంత రైతులతో మంత్రి నారాయణ సమావేశం అయిన విషయం తెలిసిందే. యండ్రాయి, వైకుంఠపురం, పెద్దమత్తూరు, కర్లపూడి రైతులతో మంత్రితో పాటు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమావేశంలో పాల్గొన్నారు. భూసమీకరణపై రైతుల అభిప్రాయాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు. భూసమీకరణపై రాజధాని రైతుల విషయంలో అనుసరించిన విధానాన్నే ఇక్కడ కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ట్రంకు రోడ్లు, ప్రధాన రహదారులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఏడాదిలోపు స్పోర్ట్స్ సిటీ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ తెలిపారు. గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో రాజధాని నిర్మాణం ఆలస్యమైందని అన్నారు. ఆ బిల్లులు చెల్లించి మళ్లీ రాజధాని పనులు మొదలుపెట్టే సమయానికి వర్షాలు ముంచెత్తాయి. రాజధాని నిర్మాణంలో భాగంగా స్మార్ట్ ఇండస్ట్రీలు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. రెండో విడత భూసమీకరణలో తీసుకుంటున్న 7 వేల ఎకరాల్లో అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ, స్మార్ట్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

## జిల్లాలో ప్రైవేట్ ఐటీఐలపై విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

**నర్సీపట్నం, పతాకం న్యూస్:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఐటీఐ కన్వీనర్‌కి ఐటీఐలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనకాపల్లి జిల్లాలో సుమారు 30 ప్రైవేట్ ఐటీఐ కళాశాలలు ఉన్నప్పటికీ, వీటిలో చాలావరకు సరైన ల్యాబ్ సదుపాయాలు, అర్హత కలిగిన బోధకులు లేకుండా సంస్థలను నడుపుతున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ, "ప్రైవేట్ ఐటీఐలు వేలకు వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయి. అయితే విద్యార్థులకు అందిస్తున్న విద్యా ప్రమాణం పూర్తిగా తక్కువ స్థాయిలో ఉంది. ప్రాక్టికల్ ల్యాబ్స్ సక్రమంగా లేకపోవడం వల్ల విద్యార్థులు నైపుణ్యాలను పొందలేకపోతున్నారు. దీనివల్ల కోర్సు పూర్తి చేసిన తర్వాత ఉద్యోగ అవకాశాలు కూడా లభించడం లేదు" అని అన్నారు. జిల్లాలో అధికారాలు వెంటనే స్పందించి విద్యా ప్రమాణాలు పాటించని కళాశాలలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల భవిష్యత్తులో విద్యార్థులను ఐక్యం చేసి భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

(మొదటిపేజీ తరువాయి)

## చంద్రబాబు ఆదేశం

సిక్స్ పథకాల, పౌరసేవలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్షించారు. దరఖాస్తులు సకాలంలో క్లియరెన్సులు, ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక, అవేర్, డేటా లేక్, ఐటీ అప్లికేషన్లపై సమావేశంలో ప్రజెంటేషన్ జరిగింది. ప్రజల నుంచి వచ్చే అర్జీలు, ఫిర్యాదులు వాటి పరిష్కారం పై హెచ్ఓడీలకు సీఎం సూచనలు చేశారు. ఉన్నతాధికారులంతా శాస్త్రీయంగా ఆలోచించి అభివృద్ధికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పీపీఏలను రద్దు చేసి గత ప్రభుత్వం రూ. 9 వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో బహిరంగ మార్కెట్‌లో యూనిట్ 5.19 విద్యుత్ కొనుగోళ్లను 4.92కు తగ్గించామని గుర్తు చేశారు. మొత్తంగా రూ. 9 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచుకోవడానికి ఈఆర్సీ అనుమతి ఇచ్చిందని అయినా ప్రజలపై భారం పడకూడదని నిర్ణయించామన్నారు. ఈ ఏడాది విద్యుత్ ఛార్జీలు పెంచమని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. రెవెన్యూ రికార్డులు ట్యాంపర్ చేయలేని విధంగా నూతన వ్యవస్థ తీసుకొస్తున్నామన్నారు. ప్రజలు మెచ్చే పాలన ఇవ్వటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను గత పాలకులు నిర్వీర్యం చేసి నిధులు మళ్లించటం వల్ల కేంద్రం కూడా కొత్త నిబంధనలు తీసుకొచ్చిందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా నూరు శాతం సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలని ఆదేశించారు. నాలెడ్జ్ ఎకానమీ దిశగా ఏపీ అడుగులు వేస్తోందని, అందుకే పెద్ద ఎత్తున కంపెనీలు వస్తున్నాయన్నారు. గత పాలకులు రాష్ట్ర బ్రాండ్ పడిపోయేలా చేసి 13 శాతం వరకు ఎక్కువ వడ్డీలకు అప్పులు చేశారన్నారు. చాలా విభాగాలు నిధులు ఎలా ఖర్చు చేశాయో కూడా తెలియని పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాలో వస్తున్న వ్యతిరేక వార్తలపై విశ్లేషించి వ్యవస్థలో లోపాలను సవరించుకోవాలని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాలు అనర్హులను తొలగించి అర్హులకు ప్రయోజనం కలిగించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎక్కువగా ఉంటే సంబంధిత శాఖ సరిగ్గా పనిచేయనట్టే అన్నారు. రెవెన్యూ, పోలీసు, పురపాలక శాఖల్లో పెద్ద ఎత్తున వస్తున్న గ్రీవెన్సులు త్వరితగతిన పరిష్కారం కావాలని ఆదేశించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ గిరిజన పాఠశాలల్లో ముస్తాబు అనే ఓ చిన్న కార్యక్రమం చేపట్టి విద్యార్థుల్లో మార్పు తెచ్చారని అభినందించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రతీ మూడు నెలలకు ఓ మారు సమీక్ష చేసుకుందామన్నారు. వేసవిలో తాగునీరు, నీటి సరఫరా విషయంలో ఇప్పటి నుంచే ప్రభుత్వ శాఖలు సిద్ధం కావాలని తెలిపారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు తీవ్ర వ్యతిరేకత : ఎమ్మెల్యే మత్స్యలింగం



**అరకులోయ, పతాకం న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'కోటి సంతకాల' ప్రచారంలో భాగంగా అరకు నియోజకవర్గంలో 53 వేలకు పైగా ప్రజలు సంతకాలు చేశారు. ఈ సంతకాల పత్రాలను బుధవారం అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం జిల్లా పరిశీలకులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, మాజీ శాసనసభ్యులు, పార్టీ నాయకుల సమక్షంలో మీడియాకు ప్రదర్శించి, టాటా ఏసీ ఆటోలో బాక్సుల్లో భద్రపరచి వైసీపీ జిల్లా కార్యాలయానికి జండా ఊపి పంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని అరకు నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఆ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తోంది. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి" అని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్, మాజీ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు ఏటివాక సత్యారావు తదితరులు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం పేదల ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. 15వ తేదీన పాడేరులో జరగబోయే భారీ ర్యాలీలో అరకు నియోజకవర్గ వైసీపీ శ్రేణులు అన్ని మండలాల నుంచి భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు, అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి, పల్టా సింగి విజయ్ కుమార్, విజయ్ పాంగి,బత్తిరి రవి ప్రసాద్, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలు పాటించండి: పట్టణ సీఐ గపూర్



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు నర్సీపట్నం డిఎస్పీ పి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నర్సీపట్నం పట్టణంలో ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్కె. గపూర్ ట్రాఫిక్ ఎస్ఐలు మరియు ట్రాఫిక్ సిబ్బంది సమక్షంలో వాసవి కళ్యాణ మండపం వద్ద ఆటో డ్రైవర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ గపూర్ ప్రజలు మరియు ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగేందుకు ఆటో డ్రైవర్లకు సలహాలు, సూచనలు అందజేశారు. నిర్ణయించిన ఆటో స్టాండ్లలోనే వాహనాలను నిలపాలని, రోడ్ల మధ్యలో మరియు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే ప్రదేశాల్లో వాహనాలు నిలపకూడదని తెలిపిన అధికారులు ప్రయాణికులను ఎక్కించే మరియు దించే సమయంలో ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలకు పూర్తి సహకారం అందించాలని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికులను, ముఖ్యంగా ఫ్రంట్ సీట్లో, ఎట్టి పరిస్థితుల్లోనూ కూర్చోబెట్టరాదని హెచ్చరించారు. ప్రతి వాహనానికి అవసరమైన రికార్డులు మరియు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని విమర్శించారు. అదే విధంగా ఆటో స్టాండ్‌లో సీరియల్ విషయంలో గొడవలు పెట్టకుండా, ఏవైనా సమస్యలు ఉంటే యూనియన్ అధ్యక్షుడి సమక్షంలో పరస్పరం మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల భద్రత కోసం ఈ చర్యలు తీసుకుంటున్నామని, అందరూ ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని అయన విజ్ఞప్తి చేశారు.

# మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల కోసం వైసీపీ పనిచేస్తుంది: బూడి ముత్యాలనాయుడు



**దేవరాపల్లి, పతాకం న్యూస్:** మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల కోసం వైఎస్ఆర్సిపి పనిచేస్తూనే ఉంటది.. కోటి సంతకాల సేకరణ అనుకుంటే రాష్ట్రవ్యాప్తంగా అనుకున్న దానికంటే రెట్టింపు ప్రజలు సంతకాలు పెట్టారంటే ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత ఎట్లా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిరంకుశ పాలన సాగిస్తున్న టిడిపి పై వైసిపి పోరాడుతూనే ఉంటది అని మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు, ఒక్క మాడుగుల నియోజకవర్గంలో 50 వేల మంది సంతకాలు చేశారంటే ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత ఎట్లా ఉందో ముఖ్యంగా నియోజకవర్గంలో ఎందుకు ఎమ్మెల్యేని గెలిపించామా అనే బాధపడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఎమ్మెల్యే బండారు వల్ల ప్రజల బాధలు ఎక్కువయ్యాయని , టిడిపి పాలన ప్రజలు వ్యతిరేకిస్తున్నారని మాజీ మంత్రి అన్నారు. మాడుగుల నియోజకవర్గం,దేవరాపల్లి మండలం,తారువ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాలనాయుడు క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్య అతిథిలుగా రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాలనాయుడు ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ ముఖ్య అతిధులుగా విచ్చేసి నియోజకవర్గం స్థాయిలో కోటిసంతకాల కార్యక్రమం విజయవంతం చేయడంతో, నేడు నియోజకవర్గం నుండి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనకు తరలింపునకు జెండా ఊపి వాహనాన్ని తరలించారు ఈ యొక్క కార్యక్రమంలో దేవరాపల్లి మండల ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి,దేవరాపల్లి మండల జడ్పీటీసీ కర్రి సత్యం ,కే.కోటపాడు మండల ఎంపీపీ శ్రీ రెడ్డి జగన్ మోహన్, చీడికాడ మండల ఎంపీపీ,కురచా జయమ్మ మాడుగుల మండల జడ్పీటీసీ కిముడు రమణమ్మ ,జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ సేనాపతి కొండలరావు, ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షులు కోటాన వెంకటరమణ,దేవరాపల్లి మండల అధ్యక్షులు బూరె బాబురావు ,చీడికాడ మండల పార్టీ అధ్యక్షులు గొల్లవిల్లి రాజబాబు,మాడుగుల మండల పార్టీ అధ్యక్షులు వేమవరపు రామాధర్మజ (పెదబాబు),వైస్ ఎంపీపీలు,రాష్ట,జిల్లా,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల కార్యవర్గ సభ్యులు, సర్పంచ్ లు ,ఎంపీటీసీలు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్లు,మాజీ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు,మాజీ కోపరేటివ్ అధ్యక్షులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువకులు,విద్యార్థులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యన్ఆర్ టెక్ హబ్‌లో నవోదయ మోడల్ టెస్ట్ నిర్వహణ

**చింతపల్లి, పతాకం న్యూస్ :** స్థానిక యన్ ఆర్ టెక్ హబ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ మరియు కోచింగ్ సెంటర్ లో నవోదయ పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు పరీక్ష విధానం తెలియజేయడం కోసం,విద్యార్థులలోని పరీక్ష పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి పరీక్ష మంచిగా రాయడంకోసం విద్యార్థులకు మోడల్ టెస్ట్ నిర్వహించినట్లు ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు మన్యం కవి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నూనే రమేష్ తెలియజేశారు. ఈ మోడల్ టెస్ట్ లో చింతపల్లి మండలమేకాక పక్క మండలాల నుండి కూడా విద్యార్థులు అధిక సంఖ్యలో పరీక్ష కు హాజరు అయ్యి తమ జ్ఞాన సామర్థ్యాన్ని పరీక్షించుకున్నారు. పరీక్ష అనంతరం విద్యార్థులకు మెలుకువలు పరీక్ష లో విజయం సాధించడం ఎలా అనే అంశంపై అవగాహన తరగతి నిర్వహించారు. ఖర్చుకు వెనకాడకుండా విద్యార్థులకు ఉచితంగా మోడల్ టెస్ట్ నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు నూనే రమేష్ ను అభినందించారు. ఇలాంటి అవకాశం కల్పించినందుకు ఇన్స్టిట్యూట్ నిర్వాహకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో శెట్టి స్వామి,శెట్టి చంద్ర శేఖర్,వంజరి మేరీ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# జనవాణి కార్యక్రమానికి మంగళగిరి వెళ్లిన ఏజెన్సీ జనసైనికులు

**అడ్డతీగల, పతాకం న్యూస్:** బుధవారం నాడు జనసేన నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి మంగళగిరి వెళ్లిన ఏజెన్సీ జనసైనికులు అడ్డతీగల మండలంలో ఉన్న సమస్యలు జనవాణి కార్యక్రమంలో ఏనుగుకొమ్ము సెంటర్ నుండి దుచ్చర్తి గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు ఆగిపోవడం వలన ప్రజలు వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని పరిస్థితిలను అర్థం చేసుకొవలని ప్రభుత్వ రిపరిజెంటుగా ఉన్నటువంటి బొలిశెట్టి శ్రీనివాస్ కి దరఖాస్తుని అందజేయడం జరిగిందని .వారు సమస్యను ఉపముఖ్యమంత్రి వర్యులు కొనదెల పవన్ కళ్యాణ్ వారికి అందజేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# పీవీజీ కుమార్ దంపతులను మర్యాద పూర్వకముగా కలిసిన చల్లా కృష్ణవేణి నానాజీ





**దేవరాపల్లి, పతాకం న్యూస్:** కాణిపాకం బోర్డు మెంబర్ చల్లా కృష్ణవేణి నానాజీ రాష్ట్ర కొప్పుల వెలమ కార్పరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ దంపతులను మర్యాద పూర్వకముగా కలిశారు. పీవీజీ కుమార్ మాట్లాడుతూపార్టీ కి కష్టపడి పనిచేసిన నానాజీ కృష్ణవేణిని గుర్తించి ఈ అవకాశం ఇచ్చిన మంత్రి లోకేష్, సీఎం కృషీ అమోఘమన్నారు. పార్టీ కోసం కష్టపడిన వాళ్లను గుర్తించి తగిన పదవి ఇవ్వటం సంతోషం అని పీవీజే కూమర్ అన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ, ఎంపీ సీఎం రమేష్ సహాయంతో ఈ సందర్భంగా టెంపుల్ డైరెక్టర్‌కి కృత్ఞతలు తెలియజేశారు

# 14న నేవీ మారథాన్



**విశాఖపట్నం, పతాకం న్యూస్ :** నేవీ దినోత్సవంలో భాగంగా తూర్పు నౌకాదళం ఈ నెల 14న 'వైజాగ్ నేవీ మారథాన్' నిర్వహించనున్నదని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పదో ఎడిషన్‌గా నిర్వహిస్తున్న ఈ మారథాన్‌లో 1,750 మంది పాల్గొంటున్నారని, 17 దేశాల ప్రతినిధులు కూడా వస్తున్నారన్నారు. దీనికి అవసరమైన ఏర్పాట్లలో వేయి మంది సిబ్బంది, రెండు వేల మంది వలంటీర్లు సేవలు అందిస్తారాన్నరు. ఈ పోటీలు 42 కి.మీ., 21 కి.మీ., 10 కి.మీ., 5 కి.మీ. విభాగాల్లో జరుగుతాయన్నారు. మారథాన్ విశాఖలో ఆర్‌కే బీచ్ వద్ద ప్రారంభమై, తీరం వెంబడి భీమిలి వరకూ కొనసాగుతుందన్నారు. ప్రతి రన్నర్‌కు డ్రై-ఫిట్ టీ షర్ట్, నేవీ థీమ్ మెడల్, గూడీ బ్యాగ్, అల్పాహారం అందజేస్తారన్నారు. ప్రజలకు శారీరక ధృఢత్వం, సముద్ర వ్యవహారాలపై అవగాహన పెంచడమే దీని ఉద్దేశమన్నారు. దీనికి ముందు ఆయన నేవీ, జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో నేవీ కెప్టెన్లు టీఆర్ఎస్ కుమార్, వినోత్ తివారీ, కమాండర్ కిశోర్, లెఫ్టినెంట్ కమాండర్లు పి.మోహంత్ నాయుడు, నరేశ్, ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్ఈ శ్యాంబాబు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుదాం

**చింతపల్లి, పతాకం న్యూస్ :** సమిష్టి కృషితో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొందామని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు అన్నారు. ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, మరో సీనియర్ నాయకుడు బండి రమణ లతో కలిసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వరాలన్నారు. నాడు వైసీపీ పాలనలో సంక్షేమ మంటూ అభివృద్ధిని విస్మరించారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇచ్చిన ఎన్నో హామీలను వైసీపీ ప్రభుత్వం విస్మరించిన విషయం ప్రజలకు తెలుసన్నారు. సంక్షేమ పథకాల పేరిట ప్రజలను ఏమార్చి వైసీపీ పాలకులు, నాయకులు అందినంత దోచుకున్నారన్నారు. వై నాట్ వన్ సెవెంటీ అంటూ కొత్త పల్లవి అందుకున్న వైసీపీ కి సార్వత్రిక ఎన్నికలలో విజ్ఞులైన ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారన్నారు.

# దేశసేవలో భాగస్వామ్యమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం




**చోడవరం, పతాకం న్యూస్ :** విద్యార్థులను దేశసేవలో భాగ స్వామ్యం చేయడమే జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఏర్పాటు లక్ష్యమని అంకుపాలెం గ్రామ సర్పంచ్ ఎన్. పరమేశ్వరి అన్నారు. చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -2 ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి కిరణ్ కుమార్, పోగ్రామ్ ఆఫీసర్ బి పిచ్చమ్మ ఆధ్వర్యంలో అంకుపాలెంలో ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అంకుపాలెం గ్రామ ప్రెసిడెంట్ ఎన్ పరమేశ్వరి మాట్లాడుతు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ద్వారా ఎన్నో ఉచిత సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం అంకుపాలెం గ్రామ ప్రెసిడెంట్ పరమేశ్వరి దోమల నివారణ మొక్క లెమన్ గ్రాస్ మొక్కలు నాటారు. మరియు మొక్కలను ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ 28 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా నర్సీపట్నం శాఖా గ్రంథాలయం డిప్యూటీ గ్రంథ పాలకులు దమయంతి పాల్గొని ఈ డిజిటల్ లైబ్రరీ గ్రంథాలయాల ప్రాముఖ్యతను గురించి, రాష్ట్రీయ ఈ పుస్తకాలు యాప్ లో ఎలా నమోదు చేసుకోవాలి అనే విషయాన్ని విద్యార్దిని విద్యార్థులచే నమోదు చేయించి చూపించారు.

# స్క్రబ్ టైఫస్‌పై అవగాహన.. మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల సమావేశం



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో స్క్రబ్ టైఫస్ (పొదగడ్డి జ్వరం) వ్యాధిపై అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ శ్యామ్ కుమార్, మండల ఎంపీడీఓ శ్రీనివాసరావు,మండలంలోని పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ అనేది త్సుత్సుగముషి(జపాన్ భాషలో) అనే చిన్న పురుగు కాటు ద్వారా వ్యాప్తి చెందే బాక్టీరియా సంక్రామక వ్యాధి అని తెలిపారు. ముఖ్యంగా పొదలు,గడ్డి,తడి ప్రదేశాలు ఉండే ప్రాంతాల్లో ఈ పురుగుల వృద్ధి ఎక్కువగా ఉంటుందని,అందువల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు,ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో చర్చించిన ఎంపీడీఓ శ్రీనివాసరావు ప్రజలకు వెంటనే అవగాహన కార్యక్రమాలు నిర్వహించి,గ్రామ స్థాయిలో ప్రచారం పెంచాలని సూచించారు. త్వరితగతిన స్పందించి,ప్రజల ఆరోగ్యం కాపాడడం తమ బాధ్యత అని అధికారులు తెలిపారు.

# నక్కపల్లికి నిప్పన్ కంపెనీ ప్రతినిధులు

**నక్కపల్లి, పతాకం న్యూస్:** జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్ కంపెనీ ప్రతినిధుల బృందం సాయంత్రం నక్కపల్లి మండలంలో పర్యటించింది. లక్సెంబర్గ్‌కు చెందిన ఆర్సెలార్ మిట్టల్- జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్ కంపెనీ సంయుక్తంగా మండలంలో స్టీల్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. స్టీల్‌ప్లాంటటు కోసం ప్రభుత్వం బుచ్చిరాజుపేట, చందనాడ, డీఎల్‌పురం, రాజయ్యపేట, వేంపాడు గ్రామాల పరిధిలో 2,164.31 ఎకరాలను కేటాయించింది. ఈ మేరకు నిప్పన్ స్టీల్‌ప్లాంటు ప్రతినిధులు జపాన్ నుంచి విశాఖ వచ్చి, అక్కడి నుంచి నక్కపల్లి చేరుకున్నారు. స్టీల్‌ప్లాంటుకు కేటాయించిన భూములను పరిశీలించారు. వీరి వెంట ఎస్ఐ సన్నిబాబు, రెవెన్యూ సిబ్బంది వున్నారు.

## 22ఏ భూముల.. కథ తేలేనా!

### 16న మెగా గ్రీవెన్స్ సెల్



**ఏలూరు, పతాకం న్యూస్:** జిల్లాలో నిషేధిత జాబితాలో చేర్చిన భూములకు పరిష్కార మార్గం యోచించే దిశగా యంత్రాంగం కసరత్తులను ఆరంభించింది. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భూములను కొన్నేళ్లుగా 22ఏ కింద నిషేధిత జాబితాలో చేర్చడంపై పలువర్గాల ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖలైన రెవెన్యూ, కలెక్టరేట్, రిజిస్ట్రేషన్, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే ఉన్నారు. రిజిస్ట్రేషన్ అధికారులు రెవెన్యూ లేదా కలెక్టర్ నుంచి నిషేధంపై నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకొస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెబుతుండడంతో ఈ భూముల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందాన నిలిచిపోయాయి. కొంతమంది రాజకీయ నాయకులు రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై ప్రభుత్వ భూములు దక్కించుకునే ప్రయత్నాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇటీవల కాలంలో కొన్ని భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. ఈ గడువును ఆర్నెళ్లకు పొడిగిస్తూ వస్తోంది. ప్రధానంగా అసైన్డ్ చేసిన, దేవాలయ కౌలు భూముల్లోను ఈ సమస్యలు చోటు చేసుకున్నాయి. దీనిపై గత నెలలో జరిగిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశం (డీఆర్సీ)లో గంటపాటు చర్చకు దారితీసింది. అజెండాలో 22ఏ అంశంపైన చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, మరో మంత్రి కొలుసు పార్థసారథి దీనికి పరిష్కార మార్గాలను అన్వేషించాలని తీర్మానించారు. ఈ నేపథ్యంలో ఈనెల 16న ఉదయం 10 గంటల నుంచి కల్టెరేట్‌లో 22ఏ నిషేధిత భూముల వ్యవహారంపై జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లు, రిజిస్ట్రేషన్‌శాఖ జిల్లా అధికారులు ఆధ్వర్యంలో మెగా గ్రీవెన్స్ దేను చేపట్టాలని యంత్రాంగం నిర?యించింది. జిల్లాలో 22ఏ కింద నిషేధిత భూముల్లో చేర్చినవి 125 దర ఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రధానంగా నూజివీడులోనే 40కు పైబడి ఈ రకంగా ప్రజలు దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. భూములను నిషేధిత జాబితాల్లో చేర్చడం వెనుక రెవెన్యూ అధికారులు తప్పి దాలు కొంతవరకు కారణం. ఎండోమెంట్, ఇతర స్థలాలకు గతంలో ఆక్రమిత పట్టాలకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లతో ఉన్నవి కూడా జాబితాలో చేర్చడానికి ఆస్కారం ఉంది. కొంత మంది డి ఫాం పట్టా భూములు అనుభవించ డానికి అవకాశం ఇస్తే అమ్మేసుకున్న బాపతు కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చినట్టు తెలుస్తోంది. ఇటీవల పీజీఆర్ఎస్, కమిషన ర్లు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారుల చుట్టూ ఈ తరహా భూములు విషయంపై ప్రజలు కాళ్లరిగేలా తిరుగుతుండడంతో ప్రజాప్రతినిధులు చొరవ తీసుకున్నారు. ప్రజలు అనుభవిస్తున్న భూములో డీసీసీబీ, ఇతర శాఖలు జప్తు చేసినవి ఉండటం చర్చనీయాంశమైంది. 22ఏ భూముల పరిష్కారం ఒక్కరోజు గ్రీవెన్స్ నిర్వహణతో రాదని అధికారులు ఒక్క నిర్ణయం వచ్చినట్టు సమాచారం. ప్రైవేట్ భూములను కబ్జా చేసిన వారు ఈ గ్రీవెన్స్‌కు ఎంత మంది వస్తారో? అంచనాకు రాలేకపోతున్నారు. మరోవైపు దీనికి పరిష్కారం మార్గం ఏ విధంగా ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ దరఖాస్తుల పరిష్కారానికి యంత్రాంగం ఒక అడుగు ముందుకేయడంతో 22ఏ నిషేధిత భూముల్లో చేర్చడంతో వాస్తవంగా ఇబ్బంది పడుతున్న వారికి కొంత ఊరట లభిస్తుందని భావిస్తున్నారు.

## కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**రాజాం, పతాకం న్యూస్:** కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు రామ్మూర్తి నాయుడు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానం రద్దుచే యాలని, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. రాజాం మెయిన్‌రోడ్‌లో సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ కార్మికులు ధర్నా నిర్వహించా రు. ఈసందరరేగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడచినా కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంత్రుల కమిటీ వేసి నెలరోజులు గడచినా నివేదిక ఇవ్వలేదని ఆరోపించారు.

## పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు చేశాం : ఎస్ఈసీ రాణికుముదిని



**హైదరాబాద్, పతాకం న్యూస్:** పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గురువారం నిర్వహించనున్న పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని తెలిపారు. బుధవారం మీడియాతో ఆమె మాట్లాడుతూ బందోబస్తు, శాంతి భద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని వెల్లడించారు. ఇప్పటివరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50 వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బ ృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ రాణికుముదిని తెలిపారు.

## ఘనంగా 76వ అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**అడ్డతీగెల, పతాకం న్యూస్:** అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని అడ్డతీగల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రంపచోడవరం ఇంచార్జీ డాక్టర్ కోదండ వాసవి అధ్యక్షతన నిర్వహించడం జరిగిందని. ఈ కార్యక్రమంలో భాగంగా మెజిస్ట్రేట్ కోర్ట్ వారు కూడా పాల్గొని న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. అడ్వకేట్ కె ఎన్ వి రమణ మూర్తి మాట్లాడుతూ చట్టం పట్ల విద్యార్థులు మంచి అవగాహన కలిగి ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టే వారిపై ఎలాంటి శిక్షలు ఉంటాయనేవి సవివరంగా వివరించారు, మరియు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎ వి మోహన మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతటి చక్కటిదో వారి యొక్క విధులు సక్రమంగా నిర్వహించగలిగితే ఎలాంటి సమస్యను అయినా రాకుండా ఎదుర్కోవచ్చు అని ప్రతి ఒక్కరు కూడా జ్ఞానమైన విద్యని అభ్యసిస్తే ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉందని ఉద్బోధించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ విద్యార్థులకు ఇంటర్నేషనల్




హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ స్టేట్ ప్రెసిడెంట్లు అయిన జాలరి వీరభద్రరావు, బాదా మోహన్, తమదాల క ృషా?రెడ్డి, అభినందన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా వారిని సంప్రదిస్తే వారికి న్యాయం చేసే దిశగా అండగా నిలబడతామని చెప్పారు. కళాశాల సిబ్బంది నుండి ఇంగ్లీష్ లెక్చరర్ శ్రీనివాస్, ఎకనామిక్స్ లెక్చరర్ నిస్సీ కుమార్, సివిక్స్ లెక్చరర్ పట్టాభి, బోటనీ లెక్చరర్ దుర్గా మహేశ్వరి, మ్యాథ్స్ లెక్చరర్ బాబూరావు తమ విద్యార్థులకు చక్కటి సందేశాలను అందించారు. దీనిలో భాగంగా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ వారు కళాశాల సిబ్బంది లో కొంతమందికి సత్కారాలు చేసి, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసియున్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మండల ప్రెసిడెంట్లు ఆయన గిరిబాబు, ముసలయ్య, లింగారెడ్డి, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోరిన పరిహారమిస్తేనే భూములిస్తాం




**ఎస్.కోట, పతాకం న్యూస్:** పోలవరం కాలువ కోసం ప్రభుత్వం తాము కోరిన పరిహారం ఇస్తేనే భూములిస్తామని వీర నారాయణం, దాంపురం గ్రామస్థులు తేల్చిచెప్పారు. పోలవ రం ప్రాజెక్ట్‌కు సంబంధించిన గ్రామసభలు స్పెషల్‌డిప్యూటీ కలెక్టర్ కళా వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వీరనారాయణం గ్రామస్థు లు ఎకరాకు రూ.50లక్షలు, దాంపురం గ్రామస్థులు ఎకరాకు రూ.80లక్షలు కావాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మేడూరు గ్రామంలో దారుణం.. భర్త ప్రాణం తీసిన భార్య



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం మేడూరు గ్రామంలో దారుణం చోటు చేసుకుంది మానవత్వం మరిచిపోయి ఇంటి యజమాని అని గ్రహించకుండా తన భర్తని కడ తీర్చిన భార్య స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయిలోతుగడ్డపంచాయతీ మేడూరు గ్రామంలో కాకరి రాజారావు భార్య దేవి వీరిద్దరి మధ్య మొబైల్ ఫోన్ ఎక్కువగా మాట్లాడొద్దు అని భర్త రాజారావు అనడంతో భార్య దేవి ఇవేకము కోల్పోయి గొడ్డలి తీసుకుని భర్త రాజారావుని అమాంతంగా కలబడి తలపై బలంగా గొడ్డలితో మోదగా భర్త రాజారావు స ృహ కూలిపోయారు సమీప గ్రామస్తులు ప్రమాదాన్ని పసిగట్టి మెరుగైన వైద్యం నిమిత్తం కేజీహెచ్ తీసుకుని వెళ్ళగా చికిత్స అనంతరం రాజారావు అక్కడికక్కడే మ ృతి చెందినట్లు వైద్యులు నిర్ధారణ చేశారు రాజారావు మరణ వార్త విన్న గ్రామస్తులు ఒక్కసారిగా శోకసముద్రంలో మునిగిపోయారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుదాం



**చింతపల్లి, పతాకం న్యూస్ :** సమిష్టి కృషితో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొందామని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు అన్నారు. ఆ పార్టీ అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, మరో సీనియర్ నాయకుడు బండి రమణ లతో కలిసి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివ ృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు వరాలన్నారు. నాడు వైసీపీ పాలనలో సంక్షేమ మంటూ అభివ ృద్ధిని విస్మరించారని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇచ్చిన ఎన్నో హామీలను వైసీపీ ప్రభుత్వం విస్మరించిన విషయం ప్రజలకు తెలుసన్నారు. సంక్షేమ పథకాల పేరిట ప్రజలను ఏమార్చి వైసీపీ పాలకులు, నాయకులు అందినంత దోచుకున్నారన్నారు. వై నాట్ వన్ సెవెంటీ అంటూ కొత్త పల్లవి అందుకున్న వైసీపీ కి సార్వత్రిక ఎన్నికలలో విజ్ఞులైన ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం చెప్పారన్నారు. అధికారంలో ఉండి సార్వత్రిక ఎన్నికలలో ప్రతిపక్ష హోదా కూడా సాధించ లేని ఏకైక ప్రభుత్వం వైసీపీ అని ఈ సందరరేగా వారు గుర్తు చేశారు. పాలనానుభవం గల చంద్రబాబు నాయుడు వలననే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలుసుకున్న ప్రజలు కేంద్ర, రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వాలకు అవకాశం కల్పించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయకుండా సర్పంచ్ లను సైతం బిక్షాటన చేయించిన ఘనత వైసీపీ కే దక్కుతుందన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను జోడెడ్ల మాదిరిగా ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.

## అద్దెకు విశాఖ స్టీల్‌ప్లాంట్ క్వార్టర్లు

### యాజమాన్యం నిర్ణయంపై ఉద్యోగ వర్గాల విస్మయం



**గాజువాక, పతాకం న్యూస్:** స్టీల్‌ప్లాంటు యాజమాన్యం వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంలో చాలా ఉత్సాహం ప్రదర్శిస్తోంది. ఉక్కు ఉద్యోగుల కోసం నిర్మించిన క్వార్టర్లను ఇప్పుడు హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) ఉద్యోగులకు అద్దెకు ఇవ్వాలని నిర?యించింది. దీనిపై ఉక్కు ఉద్యోగ వర్గాలు విస్మయం వ్యక్తంచేస్తున్నాయి. స్టీల్ ప్లాంటులో మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి ఇక్కడే రిటైరైనవారు ఉండడానికి సింగిల్ బెడ్ రూమ్ క్వార్టర్ అద్దెకు ఇవ్వమంటే కుదరదని చెబుతున్న యాజమాన్యం మరో సంస్థ ఉద్యోగులకు ఎలా ఇస్తుందని ప్రశ్నిస్తున్నారు. స్టీల్ ప్లాంటు జనరల్ ఆస్పత్రిలో స్టాఫ్ నర్సుగా పనిచేసిన ఒకామె సెక్టార్-1లో ఉంటున్నారు. ఆమెకు మనోవైకల్యం కలిగిన 30 ఏళ్ల కుమారుడు ఉన్నాడు. ఇటీవల ఆమె రిటైరయ్యారు. తన కుమారుడి ఆరోగ్య రీత్యా అదే క్వార్టర్‌లో కొనసాగుతానని, మార్కెట్‌లో ఎంత అద్దె వస్తుందో అంత చెల్లిస్తానని లేఖలు మీద లేఖలు రాస్తుంటే ఏడాదిగా ఆమెకు అవకాశం ఇవ్వడం లేదు. రిటైరైనా ఇంకా ఉంటున్నారని జరిమానాతో అద్దె వసూలు చేస్తున్నారు. స్టీల్ ప్లాంటు కోసమే పనిచేసిన వారికి ఉండడానికి అవకాశం ఇవ్వని యాజమాన్యం హెచ్‌పీసీఎల్‌కు ఎలా ఇస్తుందని ఉద్యోగ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. స్టీల్ ప్లాంటులో 14 వేల మంది ఉద్యోగులు ఉండేవారు. వారి సంఖ్యను 9,500కు తీసుకువచ్చారు. ప్లాంటును పూర్తిస్థాయిలో నడపాలంటే ఇంకో రెండు వేల మందిని రిక్రూట్ చేసుకోవాలి. ఉద్యోగుల కోసం మూడు దశాబ్దాల క్రితం ఆరు వేల క్వార్టర్లు నిర్మించారు. కొన్ని నిర్వహణ లేకపోవడంతో పాముల నిలయాలుగా మారాయి. పొదలు పెరిగిపోయాయి. టౌన్‌షిప్‌కు ఓ మూలగా సెక్టార్-12లో సి, డి-టైప్ క్వార్టర్లు ఉన్నతాధికారుల కోసం నిర్మించారు. 1,300 చ.అ. విస్తీర్ణంలో 3 బెడ్‌రూమ్స్ ఉంటాయి. వీటిని ఇప్పుడు హెచ్‌పీసీఎల్ ఉద్యోగులకు అద్దెకు ఇవ్వాలని యాజమాన్యం నిర?యించింది. దీనిపై హెచ్‌పీసీఎల్ యాజమాన్యం వారి ఉద్యోగులకు లేఖలు పంపుతోంది. ఆ క్వార్టర్లను తీసుకోవడానికి ఎవరికైనా ఆసక్తి ఉంటే సమాధానం ఇవ్వాలని, దాని ప్రకారం స్టీల్ ప్లాంటుతో ఒప్పందం చేసుకుంటామని చెబుతోంది. ఇలా డి-టైప్ క్వార్టర్లలో ఓ 20 వరకు అద్దెకు ఇవ్వడానికి అనువుగా ఉన్నాయి. వాటి ద్వారా మహా వస్తే నెలకు రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల అద్దె వస్తుంది. ఆ ఆదాయం కోసం మరో సంస్థకు అద్దెకు ఇవ్వాల్సిన అవసరం ఉందా?...అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఉద్యోగులు అందరికీ బలవంతంగా క్వార్టర్లు కేటాయిస్తున్నారు. అయినా చాలామంది ఈ సి, డి క్వార్టర్లు తీసుకోవడానికి ముందుకురావడం లేదు. ఖాళీగా ఉంటే పాడైపోతాయని, ఎంతో కొంత ఆదాయం వస్తుందనే ఆలోచనతోనే ఈ ప్రతిపాదన చేశామని ప్లాంటు యాజమాన్యం చెబుతోంది.

## దేశసేవలో భాగస్వామ్యమే ఎన్‌ఎస్ఎస్ లక్ష్యం



**చోడవరం, పతాకం న్యూస్ :** ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంప్ 6వ రోజు అంకుపాలెం లో చోడవరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ బి. పిచ్చమ్మ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. విద్యార్థులు సమాజానికి , దేశానికి సేవచేయడం ద్వారా వ్యక్తిత్వ వికాస అభివ ృద్ధి జరుగుతుందని, సేవలో భాగ స్వామ్యం చేయడమే జాతీయ సేవా పథకం ఏర్పాటు లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -2 అంకుపాలెం లో ప్రభుత్వ డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి కిరణ్ కుమార్, పోగ్రామ్ ఆఫీసర్ బి పిచ్చమ్మ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ సేవా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి వి.అప్పల నాయుడు మాట్లాడుతు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ద్వారా ఎన్నో ఉచిత సేవలు అందిసస్తున్నట్టు తెలిపారు. అనంతరం జి.ఎస్.టీ 2.0 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ మరియు కళాశాల28 మంది బాలికలు, 22 మంది బాలురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఎన్. ఎమ్ అప్పలనరసమ్మ వివిధ రకాల వ్యాధులపై వాలంటీర్స్ కు అవగాహన కల్పించారు .

## 400 నుండి 500 వరకు విమానాలు తగ్గించుకుంటున్న ఇండిగో




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** పూర్తి స్థాయిలో అన్ని విమానాలు నడపడంలో విఫలమైనందున 10 శాతం విమానాల్లో కోత విధించాలని ఇండిగోకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు ఇచ్చింది. తమ విమాన సర్వీసులు దాదాపు సాధారణ స్థితికి వచ్చాయని ఇండిగో సంస్థ పేర్కొన్నప్పటికి కేంద్రం ఈ ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం తరపున పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డిజిసిఎ) ఇండిగోకు ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం ఇండిగో రోజుకు సుమారు 2200 సర్వీసులు నిర్వహిస్తున్నందు వలన 200కు పైగా సర్వీసులను రద్దు చేయాల్సి ఉంటుంది. కాగా, మరోవైపు ఇండిగో సిఇఓ పీటర్ అల్బర్స్ ఒక వీడియో ప్రకటనలో ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలు పూర్తి స్థాయిలో స్థిరీకరించబడ్డాయని, సంస్థ వెబ్‌సైట్‌లో కనిపించే విమానాలు సర్దుబాటు చేసిన నెట్‌వర్క్‌తో షెడ్యూల్ ప్రకారం నడుస్తాయని తెలిపారు. డిసెంబరు 8నాటికి, తమ నెట్‌వర్క్‌లోని 138 ప్రాంతాలకు విమానాలు నడిపామని చెప్పారు. అలాగే ఆన్ టైమ్ పెర్‌ఫార్మెన్స్ (అంతరాయాలు, ఆలస్యాలు లేకుండా సకాలంలో విమానాలు రాకపోకలు) కూడా సాధారణీకరించబడిందని అల్బర్స్ తెలిపారు. పైలట్ల విధులు, పనివేళలకు సంబంధించి ప్రభుత్వం సవరించిన నిబంధనల కారణంగా తమకు ప్రణాళికాపరమైన ఇబ్బందులు తలెత్తాయని, వాటివల్లే ఈ అంతరాయాలు కలిగాయని ఇండిగో డిజిసిఎకు, కేంద్ర పౌర విమానయానశాఖకు ఇప్పటికే తెలియచేసింది. నవంబరు 1 నుండి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధనల ప్రకారం ఇండిగో ఎయిర్‌లైన్స్ స్వయంగా వెల్లడించిన మేరకు అవసరమైన దానికన్నా 65మంది కెప్టెన్లు తక్కువగా వున్నారు. మొత్తంగా 2422మంది కెప్టెన్లు అవసరం కాగా, 2357మందే అందుబాటులో వున్నారు. దీంతో నెల రోజులు గడిచేసరికి ఎయిర్‌లైన్స్ పెద్ద సంక్షోభంలో పడిపోయింది.

## త్వరలో గోవర్ధనగిరి రైతు బజార్ ప్రారంభం



**కర్నూలు, పతాకం న్యూస్:** నగర పరిధిలోని రైతుబజార్లకు మహర్దశ పట్టనుంది. కల్లూరు ఇండస్ట్రీరియల్ ఏరియాలో నిర్మించిన గోవర్ధనగిరి రైతుబజార్‌ను త్వరలో ప్రారంభిచనున్నారు. ఇప్పటి దాకా ఇబ్బంది పడుతున్న రైతులు, వినియోగదారుల ఇబ్బందులు తీరనున్నాయి. తాగునీటి సమస్యతో ఇంతకాలం ప్రారంభం కాలేదు. త్వరలోనే తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏడీఎం నారాయణమూర్తి తెలిపారు. సి.క్యాంపు రైతుబజారుకు అనుబంధంగా పక్కనే ఉన్న ఆర్అండ్ బీ క్వార్టర్లను అప్పగించిన విషయం తెలిసిందే. ఈ పది క్వార్టర్లను కూల్చివేసి ఆస్థలంలో అన్ని సౌకర్యాలతో నూతన రైతు బజార్‌ను నిర్మించేం దుకు సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేశారు. త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు చేసినట్లు అధికా రులు తెలిపారు. అలాగే వెంకటరమణ కాలనీ అమీన్ అబ్బాస్ నగర్ రైతుబజారులో విశాలమైన స్థలం వినియోగంలోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. అలాగే కొత్తపేట రైతుబజారులో మరమ్మ తులు చేసి, ఆదాయాన్ని పెంచే దిశగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

## నకిలీ బంగారంతో మోసం.. బ్యాంకు సిబ్బంది అలర్ట్..



**శ్రీ సత్యసాయి జిల్లా, పతాకం న్యూస్:** అత్యవసరంగా డబ్బులు కావాల్సి వచ్చినప్పుడు ఇంట్లోని బంగారాన్ని బ్యాంకుల్లో పెట్టి డబ్బులు తీసుకుంటాము. బ్యాంకులు కూడా మన దగ్గర ఉన్న బంగారానికి ఎంత వస్తుందో చూసి అంత మేరకు నగదును ఇస్తుంటారు. ఇదే కొందరు వ్యక్తులు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రయత్నించి బొక్కబోర్లాపడ్డారు. నకిలీ బంగారంతో బ్యాంకులనే మోసం చేయాలని చూశారు. అయితే బ్యాంకు సిబ్బంది అప్రమత్తతతో నకిలీ బంగారం ముఠా గట్టు రట్టైంది. బ్యాంకులనే బురిడీ కొట్టించేందుకు యత్నించిన ముఠా.. చివరకు జైలు ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోంది. ఈ ఘటన సత్యసాయి జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని ఓబులదేవరచెరువు, గోరంట్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నకిలీ బంగారం పెట్టి గోల్డ్ లోన్ తీసుకునే ప్రయత్నం చేసి అడ్డంగా దొరికిపోయింది నకిలీ బంగారం ముఠా. సదరు ముఠా సభ్యులు ఇదే బ్యాంకులో నకిలీ బంగారం పెట్టి ఓ సారి లోన్లు తీసుకున్నారు. అయితే మరోసారి అదే బ్యాంకులో గోల్డ్ లోన్ తీసుకోవడానికి రావడంతో వెంటనే బ్యాంకు సిబ్బంది అప్రమత్తమయ్యారు. నకిలీ బంగారం ముఠా సభ్యులు వచ్చిన వెంటనే గేట్లకు తాళం వేసిన బ్యాంకు సిబ్బంది.. పోలీసులకు సమాచారం ఇచ్చారు.వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు నకిలీ బంగారం ముఠాను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నకిలీ బంగారం ముఠా గుట్టు రట్టవడంతో శ్రీ సత్యసాయి జిల్లాలోని బ్యాంకర్లను పోలీసులు అప్రమత్తం చేశారు. బంగారం పెట్టి లోన్లు తీసుకోనే వారి విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు.

# గ్యారంటీ లేని 'ఉపాధి



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (రేగా) వచ్చి ఇరవై ఏళ్లయింది. గ్రామీణ పేద వ్యవసాయ శ్రామికులకు సంవత్సరంలో కనీసం వంద రోజుల పని కల్పనకు గ్యారంటీ చేసిన 'రేగా' స్ఫూర్తిని మోడీ ప్రభుత్వం తన పదేళ్ల జమానాలో అంతకంతకూ నిర్వీర్యం కావించడం ఆందోళనకర విషయం. పనుల్లేని సమయాల్లో ఉపాధి హామీ ద్వారా కొన్ని రోజుల్లోనైనా పేదల కడుపు నింపుతున్న చట్టానికి తూట్లు పొడిచి వారి పొట్ట కొట్టడం కేంద్ర ప్రభుత్వం మూటగట్టుకున్న దుర్మార్గం. ఉపాధి హామీపై మోడీ సర్కార్ రచిస్తున్న కుట్రలను వామపక్షాలు, ప్రజాసంఘాలు, ఎన్‌జిఒలు, పలు అధ్యయన సంస్థలు, సామాజిక కార్యకర్తలు ఎప్పటికప్పుడు వెలుగులోకితెచ్చి ఎండగడుతున్నా వెనక్కితగ్గేదేలే.. అంటోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో రేగా పరిస్థితి ఎంత అన్యాయంగా ఉందో 'లిబ్‌టెక్' సంస్థ కుండబద్దలు కొట్టింది. ఈ దుస్థితి మన ఒక్క రాష్ట్రానికే కాదు పలు బిజెపి పాలక రాష్ట్రాల్లో కొనసాగుతోంది. దేశంలో 12 కోట్ల మంది పేదలకు జాబ్ కార్డులు జారీ చేయగా వాటిలో యాక్టివ్‌గా ఉన్నవి ఐదున్నర కోట్లు మాత్రమే. ఒక్క ఏడాదిలో జాబ్‌కార్డుల సంఖ్య అమాంతం మూడున్నర కోట్లకు తగ్గిపోయింది. కోట్లలో జాబ్‌కార్డులు తగ్గిపోయాయంటే ఉపాధి హామీ చట్టం అమలు ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. ఆ ప్రభావం గ్రామీణ పేదల ఉపాధిపై కచ్చితంగా పడుతుంది.

యుపిఎ-1 ప్రభుత్వంలో వామపక్షాల ఒత్తిడితో 2005లో ఈ చట్టం రాగా 2006 సెప్టెంబర్‌లో 200 జిల్లాల్లో ప్రారంభించి 2008 నుంచి అన్ని జిల్లాలకు విస్తరించారు. 2008-09 బడ్జెట్‌లో రేగాకు ఖర్చు చేసింది రూ. 27 వేల కోట్లు. అప్పుడు కేంద్రం మొత్తం వార్షిక బడ్జెట్ రూ.6 లక్షల కోట్లు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం బడ్జెట్ రూ.50 లక్షల కోట్లు కాగా ఉపాధి హామీకి మోడీ ప్రభుత్వం ప్రతిపాదించింది 86 వేల కోట్లు మాత్రమే. అప్పటికి ఇప్పటికి బడ్జెట్ దాదాపు 8 రెట్లు పెరిగింది. ఆ దామాషాలో ఉపాధి హామీకి కనీసం రెండు లక్షల కోట్లు కేటాయించాలి. కానీ బిజెపి ప్రభుత్వం లక్ష కోట్లు కూడా కేటాయించలేదు. కేటాయించిన నిధులు పాత బకాయిలకు, మెటీరియల్ కాంపొనెంట్‌కు సరిపోతే ఇక కూలీలకు పనులు, వేతనాలు ఎక్కడీ అప్పటికి ఇప్పటికి జనాభా 20-30 కోట్ల వరకు పెరిగింది. గ్రామీణ పేదలకు ఉపాధి హామీ స్వల్పమేనని తెలుస్తుంది. మోడీ సర్కార్ వల్లించే వికసిత్ భారత్, సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్, జిడిపి వృద్ధి.. వగైరా వగైరా పేదలనుద్దేశించి కాదు కార్పొరేట్లు, సంపన్నుల కోసమని రూఢి అవుతుంది. కరోనా ఏడాది ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు లక్ష కోట్లకుపైన కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి వ్యయం చేసింది. కరోనా సమస్య వీడినా వ్యవసాయ సంక్షోభం, భారీ యాంత్రీకరణ, అర్బన్‌లో ఉపాధికి ఒత్తిడి వెరసి గ్రామాల్లో ఉపాధి లేక పేదలు అవస్థలు పడుతున్నారు. ఈ పరిస్థితులు ఉపాధి హామీ పనులకు డిమాండ్ పెంచుతున్నాయి. ఇదే సమయంలో ఆధార్, ఇకెవైసి వంటి సాంకేతిక కారణాలు చూపి పేదలను 'ఉపాధి'కి దూరం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు రాష్ట్రంలో ఉపాధి హామీని క్షీణింపజేస్తున్నాయని ఈ కాలంలో పని దినాలు, పనులు చేస్తున్న శ్రామికుల తగ్గుదల తెలుపుతున్నాయి. గతేడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఎనిమిది నెలల్లో ఎస్‌సిలకు కల్పించిన పని దినాలు 5.23 కోట్లు కాగా ఈ సంవత్సరం 3.30 కోట్లకు తగ్గాయి. ఇదే సమయంలో ఎస్‌టిలకు పని దినాలు 3 కోట్ల నుంచి 1.88 కోట్లకు తగ్గాయి. ఎస్‌సిల పని దినాలు 18.7 శాతం, ఎస్‌టిలకు 17 శాతం, మొత్తం పేదలకు 13.6 శాతం తగ్గాయి. పని దినాలు ఆ మేరకు తగ్గితే ఉపాధి పొందే వారి సంఖ్యా తగ్గుతుంది. వంద రోజుల పని పూర్తి చేసుకున్న కుటుంబాలను వేళ్లపై లెక్కించొచ్చు. సాంకేతిక కారణాలతో లక్షల్లో జాబ్ కార్డుల తొలగింపు ఉండనే ఉంది. వేతనాల చెల్లింపులకు రాష్ట్రంలో విధించిన ఆంక్షలు కఠినంగా ఉన్నాయి. రోజుకు కనీస వేతనం రూ.320 దక్కాల్సింది అంతకంటే తక్కువ అందుతోంది. వాటి కోసం కొన్ని నెలలు నిరీక్షించాల్సి వస్తోంది. గ్రామీణ ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో ఏడాదిలో 200 రోజుల పనికి గ్యారంటీ, రోజుకు కనీస వేతనర 600 ఇవ్వాలన్న కార్మికుల కోర్కె సహేతుకమైనది. పట్టణ ప్రాంతాలకూ ఉపాధి హామీని విస్తరించాలన్న డిమాండ్ ఆలోచింపదగినది. పేదల కొనుగోలు శక్తి పెంచేందుకు, తద్వారా జిడిపి వృద్ధికి ఉపాధి హామీ వంటివి తోడ్పడతాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులేయడం అవసరం.

# తెలంగాణ రైజింగ్ సదస్సు గ్రాండ్ సక్సెస్..

## అంచనాలకు మించి రెట్టింపు పెట్టుబడులు!

**హైదరాబాద్, పతాకం న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సదస్సు విజయవంతమైంది. ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులను అంచనా వేయగా, దానికి దాదాపు రెట్టింపు స్థాయిలో ఏకంగా రూ.5.75 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తడమే కాకుండా, లక్షలాది ఉద్యోగాల కల్పనకు మార్గం సుగమమైంది. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో తొలిరోజు రూ.2.43 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.32 లక్షల కోట్ల పెట్టుబడులకు దేశ, విదేశీ సంస్థలు ముందుకొచ్చాయి. ఈ పెట్టుబడుల్లో సింహభాగం హరిత ఇంధన రంగానిదే కావడం విశేషం. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఏకంగా రూ.2.99 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయి. ఒక్క ఈ రంగంలోనే 1.61 లక్షలకు పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఆయా సంస్థలు ప్రభుత్వానికి తెలియజేశాయి. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ 2047' పేరుతో విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఆర్థిక, సమ్మిళిత, సుస్థిర అభివృద్ధిని మూడు మూల స్తంభాలుగా పేర్కొంటూ రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. ప్రజలు ఆకాంక్షించిన స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ఈ డాక్యుమెంట్ లక్ష్యమని సీఎం వివరించారు.

హరిత ఇంధనంతో పాటు ఫార్మా, డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, పర్యాటకం వంటి కీలక రంగాల్లోనూ భారీగా పెట్టుబడులు వచ్చాయి. ఇన్‌ఫ్రాకీ డీసీ పార్క్ రూ.70 వేల కోట్లతో డేటా పార్కును, బయోలాజికల్-ఈ, అరబిందో ఫార్మా, హెటిరో




వంటి సంస్థలు వేల కోట్ల రూపాయలతో తమ కార్యకలాపాలను విస్తరించనున్నాయి. ప్రముఖ నటులు అజయ్ దేవగణ్, సల్మాన్‌ఖాన్ ఫిలిం స్టూడియోల ఏర్పాటుకు ముందుకొచ్చారు. సదస్సులో గత పదేళ్ల పాలనపై ఎలాంటి రాజకీయ విమర్శలు చేయకుండా, కేవలం అభివృద్ధిపైనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించడం పట్ల రాజకీయ విశ్లేషకులు ప్రశంసలు కురిపిస్తున్నారు.


## ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల సబ్సిడీ విడుదలపై వెంటనే ప్రభుత్వం కళ్ళు తరవాలి



**గుంటూరు, పతాకం న్యూస్:** ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తల సబ్సిడీ విడుదలపై ప్రభుత్వం వెంటనే కళ్ళు తెరవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మంగళగిరి ఏపీఐఐసీ భవనం గేటు వద్ద రాష్ట్రవ్యాప్తంగా 8,000 మంది ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 100 శాతం సబ్సిడీ చెల్లించాలని ఏపీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక ధర్నా శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు. ఇంటికొక పారిశ్రామిక వేత్తను చేస్తానని చంద్రబాబు నాయుడు చెప్పటం బాగానే ఉందని, ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఇవ్వవలసిన సబ్సిడీలను విడుదల చేయాలని అన్నారు. విడుదల చేయకపోవడం వలన పారిశ్రామికవేత్తలు వీధుల బయట తిరుగుతూ ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఏ రకమైన సహాయ సహకారాలనైనా అందిస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సబ్సిడీలు చెల్లిస్తారని ఆశపడ్డారని%ొ% కానీ క్రమక్రమంగా అవి ఆవిరై పోయాయని తెలిపారు. దీంతో పారిశ్రామికవేత్తలుగా ఉన్న ఎస్సీ ఎస్టీ మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి దుర్భర పరిస్థితి ప్రభుత్వం కల్పించిందని విమర్శించారు. చంటి పిల్లలతో ఇక్కడకు వచ్చి ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. గత ఐదు సంవత్సరాలుగా రావలసిన చెల్లింపులు రాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడకు వచ్చినవారిని వాష్ రూములకు కూడా పోనివ్వకుండా అధికారులు వారిపై జులుం ప్రదర్శించడం దారుణమన్నారు. కులవివక్ష చూపుతున్నారని విమర్శించారు. కనీసం మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం దారుణమన్నారు. ఇక్కడ కూర్చొని అన్నం తింటున్న ప్లేట్లను విసిరి వేయడం దారుణమైన చర్య అన్నారు. కనీసం మానవ హక్కుల కూడా లేకుండా ఇక్కడ అధికారి యంత్రాంగం ఉందని ధ్వజమెత్తారు. వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఇక్కడ ఉన్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమా అగ్రవర్ణ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. పెద్ద కంపెనీలకు వందల కోట్ల రూపాయలను పూర్తిగా చెల్లించడం జరిగిందని అన్నారు. దీన్ని బట్టి చూస్తే సామాజికంగా అణిచివేసేందుకు ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు.

# క్యాల్షియం మాత్రలతో కిడ్నీలో రాళ్లు వస్తాయా?

## నిపుణులు ఏమంటున్నారంటే!



: ఎముకల నిర్మాణానికి, కండరాలను చురుగ్గా ఉంచడంలో, నాడీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో క్యాల్షియం పాత్ర అపారమైనది. అందుకే రోజుకు తగిన మొత్తంలో క్యాల్షియం తీసుకోవాలని సూచిస్తుంటారు నిపుణులు. అయితే శరీరానికి అవసరమయ్యే క్యాల్షియంను ఆహారం రూపంలో పొందలేని వారు సప్లిమెంట్స్? వాడుతుంటారు. అయితే ఈ క్రమంలోనే ఈ మాత్రలు వాడటం వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయనే భయంతో కొద్దిమంది వాటిని దూరం పెడుతుంటారు. అసలు ఇది నిజమేనా? కిడ్నీల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయి? దీనిపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు చూద్దాం.

రక్తంలోని మలినాలను వడగట్టడంలోనూ, శరీరంలోని ఆమ్ల, క్షార స్థాయిని నియంత్రించడంలోనూ కిడ్నీలది కీలక పాత్ర. అయితే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడానికి అనేక కారణాలు ఉన్నాయని.. మరీ ముఖ్యంగా నీళ్లు తక్కువగా తాగుతున్నప్పుడు, మాంసాహారం అధికంగా తింటున్నప్పుడు, స్టెరాయిడ్‌లను ఎక్కువ మోతాదులో తీసుకున్నప్పుడు ఈ సమస్య ఎక్కువవుతుందని చెబుతున్నారు. అలాగే శరీరంలో విటమిన్ బి6, సి లోపం ఉన్నప్పుడు, విటమిన్ డి అధికంగా ఉన్నప్పుడు, మద్యం ఎక్కువగా తాగే అలవాటు ఉన్నప్పుడు కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరిస్తున్నారు. అంతే కాకుండా, వ్యాయామం చేయకపోయినా, ఒబెసిటీ ఉన్నా, డయాబెటిస్?తో బాధపడుతున్నవారికీ కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని అంటున్నారు.

క్యాల్షియం మాత్రలు వేసుకుంటే కిడ్నీ రాళ్లు ఏర్పడతాయని కొందరు భావిస్తుంటారు. అయితే ఇది కేవలం అపోహ అంటున్నారు సీనియర్ యూరాలజిస్ట్ డా. కె. సుబ్రహ్మణ్యం. అవసరమైనప్పుడు క్యాల్షియం మాత్రలు వేసుకోవటం తప్పనిసరని చెబుతున్నారు. లేకపోతే ఎముకలు బలహీనమై తేలికగా విరిగే ప్రమాదముంటుందని హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఎముక క్షీణించినప్పుడు (ఆస్టియోపీనియా), ఎముక గుల్లబారినప్పుడు (ఆస్టియోపోరోసిస్), ఎముక శస్త్రచికిత్సల వంటి సందర్భాల్లో నిపుణులు క్యాల్షియం మాత్రలు సూచిస్తుంటారు. ముఖ్యంగా వృద్ధులు, నెలసరి నిలిచిన మహిళల్లో ఎముకలు బలంగా ఉండటానికివి అత్యవసమని పేర్కొంటున్నారు. అయితే కొందరు వీటితో కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని వేసుకోవటం మానేస్తున్నారని తెలియజేస్తున్నారు. కిడ్నీ రాళ్లు చాలా వరకూ క్యాల్షియంతో కూడుకున్నవి కావటం వల్ల ఈ అపోహకు గురవుతుంటారని.. నిజానికి క్యాల్షియం మాత్రలతో కిడ్నీలో రాళ్లేమీ ఏర్పడవంటున్నారు. “మందుల్లోని క్యాల్షియం రక్తంలో కలిసి ఎముకల్లోకి చేరుతుంది. కొంత మూత్రం ద్వారా బయటకు పోతుంది. ఇది ఎలాంటి ఇబ్బంది కలిగించదు. అయితే, ఇప్పటికే కిడ్నీ రాళ్లు ఏర్పడే అవకాశం ఉన్నవారు మాత్రం కాస్త జాగ్రత్తగా ఉండాలి. వీరికి మూత్రంలోకి చేరుకున్న క్యాల్షియం, మూత్రపిండాల్లో పోగుపడి రాళ్లు ఏర్పడే అవకాశం పెరగొచ్చు. ఇలాంటి వారు మందుల కన్నా పాలు, పెరుగు, చీజ్, రాగుల లాంటి ఆహార పదార్థాల ద్వారా క్యాల్షియం లభించేలా చూసుకోవటం మంచిది”- డా.కె. సుబ్రహ్మణ్యం, సీనియర్ యూరాలజిస్ట్

ఒకవేళ క్యాల్షియం మందులు తప్పనిసరిగా వేసుకోవాల్సి వస్తే కాస్త ఎక్కువగా నీరు తాగాలంటున్నారు. అలాగే, విటమిన్ డి తగినంత లభించేలా చూసుకోవాలని పేర్కొంటున్నారు. ఇది శరీరం క్యాల్షియాన్ని సంగ్రహించుకోవటానికి తోడ్పడుతుందని పేర్కొంటున్నారు. దీంతో మూత్రంలో క్యాల్షియం పోగుపడకుండా చూసుకోవచ్చని తెలియజేస్తున్నారు. రాళ్లు ఏర్పడే స్వభావం లేనివారికైతే మాత్రలతో ఎలాంటి ఇబ్బందీ ఉండదని చెబుతున్నారు. కాకపోతే భోజనం చేసిన వెంటనే లేదా భోజనంతో పాటు క్యాల్షియం మాత్రలు వేసుకోవటం, కాస్త ఎక్కువ నీరు తాగటం మంచిదని సూచిస్తున్నారు.

## ముఖ సౌందర్యానికి

# కీర దోసకాయ..



దోసకాయ ఆరోగ్యకరమైన సూపర్ ఫుడ్. ఇందులో మంచి మొత్తంలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అందువల్ల మీరు మీ ముఖానికి దోసకాయను ఉపయోగిస్తే అది మీ చర్మ కణాలను రిపేర్ చేస్తుంది. మంచి కణాల పెరుగుదలను పెంచుతుంది. దీనితో పాటు, యాంటీ ఏజింగ్ లక్షణాలు కూడా దోసకాయలో ఉన్నాయి. ఇది మీ ముఖంపై ఉండే ముడతలు, ఫైన్ లైన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. దీంతో మీ ముఖం గ్లో పెరగడమే కాకుండా, వృద్ధాప్య ప్రభావాలను కూడా చాలా వరకు నియంత్రించవచ్చు. తద్వారా మీకు ఆరోగ్యకరమైన, యవ్వన, మ ృదువైన చర్మాన్ని అందిస్తుంది. అయితే, కీరదోసకాయను ముఖానికి ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం..మార్కెట్‌లో లభించే కెమికల్ ఆధారిత ఫేషియల్ ఉత్పత్తులకు బదులుగా ఇంట్లో లభించే దోసకాయ సహాయంతో మీ ముఖ చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. చర్మాన్ని యవ్వనంగా ఉంచుకోవడం కోసం కీరదోసతో పలు రకాల ఫేస్ ప్యాక్‌లను తయారు చేసుకోవచ్చు. అందులో భాగంగా, కీరదోస, అలోవెరా జెల్‌తో ఫేస్‌ప్యాక్ అదుతేంగా పనిచేస్తుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి , విటమిన్ బి ఉన్నాయి. ఇవి చర్మానికి సమ ృద్ధిగా పోషణను అందిస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది.

మార్కెట్‌లో లభించే కెమికల్ ఆధారిత ఫేషియల్ ఉత్పత్తులకు బదులుగా ఇంట్లో లభించే దోసకాయ సహాయంతో మీ ముఖ చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. చర్మాన్ని యవ్వనంగా ఉంచుకోవడం కోసం కీరదోసతో పలు రకాల ఫేస్ ప్యాక్‌లను తయారు చేసుకోవచ్చు. అందులో భాగంగా, కీరదోస, అలోవెరా జెల్‌తో ఫేస్‌ప్యాక్ అదుతేంగా పనిచేస్తుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి , విటమిన్ బి ఉన్నాయి. ఇవి చర్మానికి సమ ృద్ధిగా పోషణను అందిస్తాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. కీరదోసకాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మానికి తేమను అందించడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే ఎలిమెంట్స్ చర్మాన్ని డీప్ క్లీనింగ్ చేయడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే మినరల్స్ , యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ ముఖంపై రంధ్రాల పరిమాణం పెరగకుండా నిరోధించడంలో సహాయపడతాయి. అలోవెరా జెల్ లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మాన్ని అన్ని రకాల స్కిన్ ఇన్ఫెక్షన్లనుండి రక్షిస్తుంది. కీరదోసకాయలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తేమను అందించడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే ఎలిమెంట్స్ చర్మాన్ని డీప్ క్లీనింగ్ చేయడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే మినరల్స్ , యాంటీ ఆక్సిడెంట్ ఎలిమెంట్స్ ముఖంపై రంధ్రాల పరిమాణం పెరగకుండా నిరోధించడంలో సహాయపడతాయి. అలోవెరా జెల్ లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మాన్ని అన్ని రకాల స్కిన్ ఇనెక్షన్ల నుండి రక్షిస్తుంది. ముందుగా ఒక గిన్నెలో దోసకాయ తొక్క తీసి బాగా రుబ్బుకోవాలి. కలబంద నుండి ఆకులను పగలగొట్టి అందులో ఉండే జెల్‌ను తీయండి. ఈ రెండింటినీ బాగా కలపాలి. సుమారు 25 నిమిషాల పాటు ముఖంపై అప్లై చేసి వదిలేయండి. ఆ తరువాత, శుభ్రమైన నీటితో కడిగేసుకోవాలి. మీరు ఈ ఫేస్ ప్యాక్‌ని వారానికి 3 సార్లు ప్రయత్నించవచ్చు. దీన్ని నిరంతరం ఉపయోగించడం ద్వారా, మీ ముఖ చర్మం కొన్ని రోజుల్లో యవ్వనంగా , ప్రకాశవంతంగా కనిపిస్తుంది. మీ అందం కూడా రెట్టింపు అవుతుంది.ముందుగా ఒక గిన్నెలో దోసకాయ తొక్క తీసి బాగా రుబ్బుకోవాలి. కలబంద నుండి ఆకులను పగలగొట్టి అందులో ఉండే జెల్‌ను తీయండి. ఈ రెండింటినీ బాగా కలపాలి. సుమారు 25 నిమిషాల పాటు ముఖంపై అప్లై చేసి వదిలేయండి. ఆ తరువాత, శుభ్రమైన నీటితో కడిగేసుకోవాలి. మీరు ఈ ఫేస్ ప్యాక్‌ని వారానికి 3 సార్లు ప్రయత్నించవచ్చు. దీన్ని నిరంతరం ఉపయోగించడం ద్వారా, మీ ముఖ చర్మం కొన్ని రోజుల్లో యవ్వనంగా , ప్రకాశవంతంగా కనిపిస్తుంది. మీ అందం కూడా రెట్టింపు అవుతుంది.

3 / 6

# ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలి



**అనకాపల్లి, పతాకం న్యూస్:** ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలని కోరుతూ అనకాపల్లి డివిజన్ కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బుధవారం అనకాపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టెట్ మినహాయింపు కోసం నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి లక్ష్మీ మాట్లాడుతూ టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) అనేది 2010వ సంవత్సరంలో ప్రభుత్వాలు ప్రవేశపెట్టాయి. కాబట్టి 2010 తర్వాత ప్రకటించబడిన అన్ని డీఎస్సీలలో టెట్ పరీక్షలు కూడా కలిపి నిర్వహించారు. కానీ 2010 కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ రాసుకునే అవకాశం 2010 కి ముందు లేదు. ఇటీవల సుప్రీంకోర్టు ఉపాధ్యాయులందరూ టెట్ పరీక్ష పాస్ అవ్వాలి లేదా ఉద్యోగాలు వదులుకోవాలి అని వ్యాఖ్యానించిన ఫలితంగా దేశవ్యాప్తంగా లక్షల మంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుంచి మినహాయింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం పార్లమెంటుకు లెటర్ రాసి పార్లమెంట్లో చట్ట సవరణ చేసే దిశగా చర్యలు చేపట్టవలసిందిగా డిమాండ్ చేస్తున్నామని టెట్ నుండి మినహాయింపు ఇచ్చేవరకు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉద్యమాలు చేస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని, పార్లమెంట్లో ఆర్టిఈ యాక్ట్ సెక్షన్ (1) ను అమెండ్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ షేక్ ఆయేషా కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు జి ఎస్ ప్రకాష్, నడిగట్ల శేషు కుమార్, సీనియర్ నాయకురాలు ఎస్ఎస్ నాగమణి, మండల నాయకులు చింతాడ వెంకటరమణ,మామిడి బాబురావు, రబాకరవి, శంకర్, సత్యవేణి, ఝాన్సీ, కిషోర్, శివశ్రీ, శ్రీనివాస్, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'కొటియా' గుండెల్లో బాక్సైట్ గునపం

## సుప్రీంకోర్టు స్టే ఉన్నా బాక్సైట్ తవ్వకాలకు ఒడిశా దూకుడు



**పార్వతీపురం, పతాకం న్యూస్:** ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతంలోగల వివాదాస్పద కొటియా గ్రామాల గుండెల్లో బాక్సైట్ తవ్వకాలకు గునపం దించేందుకు రంగం సిద్ధమైంది. సుప్రీం కోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ గత కొంతకాలంగా ఒడిశాలోని బిజెపి సర్కార్ దూకుడు ప్రదర్శిస్తోంది. వివాదాస్పద కొటియా గ్రామాల్లోకి ఆంధ్రా అధికారులను, ఉద్యోగులను రానీయకుండా అడ్డుకుంటోంది. ఎగువ శెంబి, దిగువ శెంబి, గంజాయిబద్ర గ్రామాల్లో పుష్కలంగా ఉన్న బాక్సైట్ గనులను కొల్లగొట్టేందుకు 1,745 ఎకరాల భూములను లీజుకిచ్చింది. ఒడిశా ప్రభుత్వం ఏకపక్షంగా పొట్టంగి సమితి పరిధిలో ఉన్న బాక్సైట్ తవ్వకాలకు అనుమతి మంజూరు చేసింది. ఈ భూముల్లోనే చాలావరకు కొటియా గిరిజన గ్రామాలు ఉన్నాయి. కొరాపుట్ జిల్లా దమన్‌జోడిలో ఉన్న నేషనల్ అల్యూమినియం కంపెనీ (నాల్కో) రిఫైనరీ సామర్థ్యాన్ని 22.75 లక్షల నుంచి 32.75 లక్షల టన్నులకు పెంచాలని నిర్ణయించారు. దీనికి కావాల్సిన బాక్సైట్ ముడిసరుకును కొటియా గ్రామాల నుంచి తరలించేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు బాక్సైట్ తవ్వకాలకు దిలీప్ బిల్డ్ కాన్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థకు 50 సంవత్సరాల లీజుకు అనుమతి మంజూరు చేసింది. వచ్చే నెల నుంచి బాక్సైట్ తవ్వకాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఒడిశా అధికారులు, పోలీసులు వ్యూహాత్మకంగా ఎపి అధికారులను కొటియా గ్రామాల్లోకి అడుగు పెట్టనీయకుండా దౌర్జన్యానికి దిగుతున్నారు. గిరిశిఖర గ్రామాల్లో ఉన్న కొటియా గ్రామాల గిరిజనులు పోడు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. మైనింగ్ తవ్వకాలు ప్రారంభమైతే వేలాది మంది గిరిజనుల మనుగడ ప్రమాదంలో పడనుంది. వివాదాస్పద కొటియా గ్రామాల్లో ఖనిజ సంపద పుష్కలంగా ఉండడంతో ఆ గ్రామాలపై ఆధిపత్యం కోసం ఒడిశా నానా తంటాలు పడుతోంది. మెజారిటీ గ్రామాల గిరిజనులు వ్యతిరేకంగా ఉండడంతో మైనింగ్ తవ్వకాలకు వెనకాడుతూ వచ్చింది. 2024 ఎన్నికల్లో ఒడిశాలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఎపిలోనూ టిడిపి, జనసేన, బిజెపిలతో కూడిన ప్రభుత్వం పగ్గాలు చేపట్టింది. అక్కడ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కొటియా గ్రామాల గిరిజనులపై దౌర్జన్యాలు పెరిగాయి. స్టే ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ కొటియా గ్రామాల్లో పర్యటించేందుకు వెళ్తున్న ఎపి అధికారులను ఒడిశా పోలీసులు, అధికారులు అడ్డుకుంటున్నారు. ఇటీవల గంజాయిబద్రలో వైద్యశిబిరం నిర్వహించడానికి వెళ్లిన తోణాం వైద్యాధికారి డాక్టర్ అజరు కుమార్, సిబ్బందిని ఒడిశా పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపేశారు. 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో భాగంగా కొటియా గ్రామాలకు వెళ్లిన ఎపి వ్యవసాయ సిబ్బందిని కూడా అడ్డుకున్నారు. ఒడిశా, ఎపి మధ్య 1968 నుంచి వివాదాస్పదంగా కొటియా గ్రామాలున్నాయి. గత ఐదు సంవత్సరాల క్రితం వరకు ఈ గ్రామాల్లో రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుండేవి. 2019 నుంచి ఒడిశా ప్రభుత్వం ఎపి ప్రభుత్వ కార్యకలాపాలను అడ్డుకుంటూ దౌర్జన్యానికి దిగుతోంది. ఒడిశా ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు కొటియా గ్రామాల గిరిజనులపై 2019 నుంచి దౌర్జన్యానికి దిగుతున్నారు. ఎపి వైపు ఉండకుండా ఒడిశాలో ఉండాలంటూ ఒత్తిడి పెంచుకుంటూ వస్తున్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కొటియా గ్రామాల గిరిజనులను ఓటు వేయనీయకుండా ఒడిశాలోని కొరాపుట్ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. అయినా, నిర్బంధాన్ని అధిగమించి కొటియా గ్రామాల ఓటర్లు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎపి-ఒడిశా సరిహద్దు ప్రాంతంలో పట్టు చెన్నూరు, పగుల చెన్నూరు, గంజాయిబద్ర, సారిక, కురుకుట్టి పంచాయతీల్లో 21 కొటియా గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో మెజారిటీ గ్రామాల ప్రజలు ఎపిలో కొనసాగేందుకు ఇష్టపడుతున్నారు. కొటియాకు సమీపంలోని నాలుగైదు గ్రామాల ప్రజలు మాత్రం ఒడిశాలో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు.

2019 నుంచి 2024 వరకు ఎపిలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా ఒడిశా ప్రభుత్వం దౌర్జన్యాలకు దిగింది. ఒడిశాకు చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 'ఆంధ్రా గోబ్యాక్' అంటూ ఎపి అధికారు లనుద్దేశించి వ్యాఖ్యలు చేశారు. పట్టుచెన్నూరు గ్రామంలో పర్యటనకు వచ్చిన సందర్భంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం అప్పట్లో వివాదాస్పదమయ్యాయి. అప్పట్లో రాజన్నదొరం కొటియా గ్రామాల్లో పర్యటించేందుకు ప్రయత్నించగా ఒడిశా అధికారులు, ప్రజాప్రతినిధులు బారికేడ్లను ఏర్పాటు చేసి అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఈ పర్యటన వల్ల రెండు రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతకు దారితీస్తుందని ఎపి పోలీసులు హెచ్చరించడంతో ఆయన పర్యటన విరమించారు.




## దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ-20లో

# టీమిండియా ఘన విజయం



టీ20 ప్రపంచకప్ సన్నాహకాలను డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు ఘనంగా ఆరంభించింది. గాయంతో సుదీర్ఘ బ్రేక్ తర్వాత బరిలోకి దిగిన హార్దిక్ పాండ్యా (28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 59 నాటౌట్) అజేయ అర్ధసెంచరీతో చెలరేగగా.. ఆ తర్వాత బౌలర్లు మూకుమ్మడిగా దక్షిణాఫ్రికాపై విరుచుకుపడ్డారు. దీంతో మంగళవారం జరిగిన ఈ తొలి టీ20లో సూర్య సేన 101 పరుగులతో భారీ విజయం అందుకుంది. తద్వారా ఐదు టీ20ల సిరీస‌లో 1-0తో ఆధిక్యం సాధించింది. ముందుగా భారత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 175 పరుగులు చేసింది. తిలక్ (26), అక్షర్ (23) ఫర్వాలేదనిపించారు. పేసర్లు ఎన్‌గిడికి 3, సిపమ్లాకు 2 వికెట్లు లభించాయి. ఛేదనలో సౌతాఫ్రికా 12.3 ఓవర్లలో 74 పరుగులకే కుప్పకూలింది. బ్రెవిస్ (22) టాప్ స్కోరర్. అర్ష్‌దీప్, బుమ్రా, వరుణ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా హార్దిక్ పాండ్యా నిలిచాడు.

లక్ష్య ఛేదనలో సఫారీలు తొలి ఓవర్ నుంచే తడబడ్డారు. భారత బౌలర్ల సమిష్ఠ ప్రదర్శన ముందు నిలవలేకపోయారు. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోగా.. బ్రెవిస్ ఒక్కడే కాస్త ఫర్వాలేదనిపించాడు. భారత్ తరఫున బౌలింగ్‌కు దిగిన ఆరుగురు కూడా వికెట్లు తీశారు. 50 పరుగులకే సగం జట్టు పెవిలియన్‌కు చేరడంతో దక్షిణాఫ్రికా మరిక కోలుకోలేకపోయింది. పేసర్ అర్ష్‌దీప్ ఇన్నింగ్స్ రెండో బంతికే డికాక్ (0) వికెట్ తీయగా, పవర్‌ప్లేలో స్టబ్స్ (14), మార్క్రమ్ (14) కూడా వెనుదిరిగారు. ఈ దశలో బ్రెవిసతో పాటు యాన్సెన్ (12) ఎదురుదాడికి దిగే ప్రయత్నం చేసినా అప్పటికే మ్యాచ్ చేజారింది. కేవలం ఆరు పరుగుల వ్యవధిలోనే చివరి ఐదు వికెట్లు కోల్పోయిన సౌతాఫ్రికా కనీసం వంద పరుగులైనా చేయలేక ఆటను ముగించింది. హార్దిక్ అదుర్స్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ ఇన్నింగ్స్‌లో హార్దిక్ ధనాధన్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మ్యాచ్ ప్రాక్టీస్ పెద్దగా లేకపోయినా అదిరే స్ట్రోక్‌ప్లేతో సఫారీ బౌలర్లను సునాయాసంగా ఆడేశాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా తను మాత్రం ఎడాపెడా బౌండరీలతో ఆఖరి ఆరు ఓవర్లలో 71 పరుగులు అందించి భారీ స్కోరుకు తోడ్పడ్డాడు. పేసర్ ఎన్‌గిడి తొలి ఓవర్‌లో ఓపెనర్ గిల్ (4), మూడో ఓవర్‌లో కెప్టెన్ సూర్య (11)ను అవుట్ చేయగా 17 రన్స్‌కే జట్టు రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో మరో ఓపెనర్ అభిషేక్ (17)-తిలక్ జోడీ మూడో వికెట్‌కు 31 పరుగులు జోడించింది. భారీ షాట్లు ఆడలేకపోయిన అభిషేక్ ఏడో ఓవర్‌లో వెనుదిరిగాడు. అయితే క్రీజులో ఇద్దరు ఎడమచేతి బ్యాటర్లను ఉంచాలనే లక్ష్యంతో హార్దిక్‌కన్నా ముందు అక్షర్‌ను పంపినా తను వేగం చూపలేదు. నిదానంగా ఆడిన తిలక్‌ను 12వ ఓవర్‌లో ఎన్‌గిడి అవుట్ చేశాడు. అప్పటికి స్కోరు 78/4. ఈ పరిస్థితిలో 150 కూడా కష్టమే అనిపించినా హార్దిక్ రాకతో సీన్ మారింది. తానెదుర్కొన్న తొలి నాలుగు బంతుల్లోనే రెండు సిక్సర్లు బాది స్టేడియంలో జోష్ నింపాడు. అక్షర్ 14వ ఓవర్‌లో వెనుదిరగ్గా, అటు పాండ్యా మాత్రం ధాటిని ఆపలేదు. నోకియా ఓవర్‌లో రెండు ఫోర్లు బాదగా, అటు దూబే (11) సైతం ఎన్‌గిడి ఓవర్‌లో మరో రెండు ఫోర్లతో సహకరించాడు. ఐదో వికెట్‌కు వీరి మధ్య 33 పరుగులు జత చేరాయి. 19వ ఓవర్‌లో హార్దిక్ 6,4.. జితేశ్ (10 నాటౌట్) 6తో 18 రన్స్ వచ్చాయి. ఇక ఆఖరి ఓవర్‌లో 6,4తో హార్దిక్ 25 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసి స్కోరును 170 దాటించాడు.

# వన్డే ర్యాంకింగ్స్‌లో రోహిత్, కోహ్లీల హవా.. టాప్-5లో ముగ్గురు భారత క్రికెటర్లు



ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సత్తా చాటారు. బ్యాటింగ్ విభాగంలో వీరిద్దరూ వరుసగా తొలి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్ అనంతరం కెరీర్‌లో తొలిసారి నంబర్‌వన్ ర్యాంకు అందుకున్న రోహిత్ శర్మ.. తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మరోవైపు ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత ఫామ్ ప్రదర్శించిన విరాట్ కోహ్లీ రెండు స్థానాలు మెరుగుపరుచుకున్నాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మొత్తం 302 పరుగులు సాధించాడు. సిరీస్ ఆసాంతం నిలకడైన ప్రదర్శనతో ఆకట్టుకున్న కోహ్లీ రెండో ర్యాంకుకు ఎగబాకాడు.

ఇదే జాబితాలో భారత వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. దీంతో టాప్-5లో ముగ్గురు భారత బ్యాటర్లు ఉండటం విశేషం. ఇది వన్డే ఫార్మాట్‌లో భారత బ్యాటింగ్ ఆధిపత్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.





# కాలేజీ రోజుల్లో లెక్చరర్‌తో ప్రేమలో పడ్డాను: రాశీ సింగ్



యంగ్ హీరోయిన్ రాశీ సింగ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టారు. కాలేజీ రోజుల్లో తన లెక్చరర్‌తోనే ప్రేమలో పడ్డానని, ఆయనే తన ఫస్ట్ క్రష్ అని ఆమె వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. రాశీ సింగ్ మాట్లాడుతూ, “కాలేజీలో మా లెక్చరర్‌తో ప్రేమలో పడ్డాను. ఆయన చూడటానికి చాలా యంగ్‌గా, అందంగా ఉండేవారు. చదువులో నాకు ఎంతో సహాయం చేసేవారు. వైవా సమయంలో నన్ను ప్రశ్నలు అడిగేవాడు కాదు. రూమ్‌లో సరదాగా కబుర్లు చెప్పుకునేవాళ్లం. ఆయనే నా ఫస్ట్ లవ్. అయితే మా ప్రేమలో మేం ఎప్పుడూ హద్దులు దాటలేదు” అని తెలిపారు. ప్రస్తుతం ఆ లెక్చరర్‌కు వివాహం జరిగిందని, అయినా ఇప్పటికీ తనను ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవుతున్నారని ఆమె చెప్పుకొచ్చారు. తన ప్రేమ విషయంపై రాశీ సింగ్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఆది సాయికుమార్ హీరోగా 2021లో వచ్చిన ‘శశి’ చిత్రంతో రాశీ సింగ్ హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఆ తర్వాత ‘భూతద్ధం భాస్కర్ నారాయణ’, ‘ప్రేమ్ కుమార్’, ‘ప్రసన్న వదనం’ వంటి చిత్రాల్లో నటించి తన అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# వసూళ్ల వర్షం కురిపిస్తున్న ‘ధురంధర్’



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో... అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, సంజయ్ దత్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటించిన యాక్షన్ డ్రామా చిత్రం ‘ధురంధర్’ బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతోంది. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ భారీ మల్టీస్టారర్ చిత్రం డిసెంబర్ 5న విడుదలై ప్రేక్షకుల నుంచి అదుతేమైన స్పందన రాబడుతోంది. విడుదలైన తొలి వారాంతంలోనే రూ.100 కోట్ల మైలురాయిని దాటిన ఈ సినిమా, ఐదు రోజులు ముగిసేసరికి రూ.140 కోట్ల మార్క్ వైపు దూసుకెళుతోంది. మంగళవారం నాడు టికెట్ ధరలపై ఇచ్చిన డిస్కౌంట్ల కారణంగా వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ చిత్రం ఇప్పటివరకు భారతదేశంలో రూ.129.69 కోట్లు వసూలు చేసింది. రోజువారీ వసూళ్లను పరిశీలిస్తే, తొలి రోజైన శుక్రవారం రూ.28 కోట్లు రాబట్టి రణ్‌వీర్ సింగ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ఓపెనర్‌గా నిలిచింది. ‘పద్మావత్’, ‘సింబా’ చిత్రాల రికార్డులను ఇది అధిగమించింది. రెండో రోజు (శనివారం) 14 శాతం వృద్ధితో రూ.32 కోట్లు, మూడో రోజు (ఆదివారం) ఏకంగా 34 శాతం వృద్ధితో రూ.43 కోట్లు వసూలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. కూడా ఈ చిత్రం రూ.23 కోట్లతో గట్టి వసూళ్లు రాబట్టింది. ఐదో రోజైన మధ్యాహ్నం వరకు రూ.3.44 కోట్లు వసూలు చేసినప్పటికీ, సాయంత్రం, రాత్రి షోలతో కలెక్షన్లు గణనీయంగా పెరగవచ్చని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సోషల్ మీడియాలో వస్తున్న పాజిటివ్ బజ్, వైరల్ అవుతున్న పాటలు వసూళ్లకు మరింత ఊతమిస్తున్నాయి. కుటుంబ ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించేందుకు ఇచ్చిన డిస్కౌంట్ ఆఫర్లు బాగా కలిసొస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ వారం మొత్తం డబుల్ డిజిట్ వసూళ్లు కొనసాగితే, ఈ సినిమా అంచనాలను మించి విజయం సాధించడం ఖాయమని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




# నివేదా పేతురాజ్ పెళ్లి రద్దు?



సినీ నటి నివేదా పేతురాజ్ వివాహంపై సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చ జరుగుతోంది. ఆమె నిశ్చితార్థం రద్దయిందని తెలుస్తోంది. ఈ ఏడాది ఆగస్టులో దుబాయ్‌కి చెందిన మలయాళీ వ్యాపారవేత్త రాజ్ హిత్ ఇబ్రాన్‌తో ఆమె నిశ్చితార్థం జరిగింది. ఈ విషయాన్ని ముందుగా గోప్యంగా ఉంచి, ఆ తర్వాత సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. అయితే, తాజాగా నివేదా, రాజ్ హిత్ ఇద్దరూ తమ సోషల్ మీడియా ఖాతాల నుంచి ఎంగేజ్‌మెంట్ ఫోటోలను తొలగించడంతో వీరి పెళ్లి రద్దయిందనే ఊహాగానాలు బలపడ్డాయి.

తెలుగులో రెండేళ్ల క్రితం ‘దాస్ కా ధమ్కీ’, ‘బూ’ వంటి చిత్రాలతో పాటు ‘పరువు’ అనే వెబ్ సిరీస్‌లో నటించిన నివేదా, గత కొంతకాలంగా నటనకు దూరంగా ఉంటున్నారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టేందుకే ఆమె సినిమాలకు విరామం ఇచ్చారని భావించారు. ఆగస్టులో నిశ్చితార్థం జరగడంతో ఈ ఏడాది చివర్లో పెళ్లి ఉంటుందని ప్రచారం జరిగింది.

అయితే, ఉన్నట్టుండి ఇద్దరూ తమ ఫొటోలను డిలీట్ చేయడంతో వారి మధ్య బ్రేకప్ జరిగిందని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై నివేదా పేతురాజ్ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. మరోవైపు, రాజ్ హిత్ ఇబ్రాన్‌కు ఓ బిగ్‌బాస్ కంటెస్టెంట్‌తో నిశ్చితార్థం జరిగిందనే మరో వార్త కూడా ప్రచారంలో ఉంది. ఈ ఊహాగానాలపై స్పష్టత రావాలంటే నివేదా స్పందించే వరకు వేచి చూడాలి.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**